

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 295 | బుధవారం 04 - నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,



పిఠాపురం మున్సిపాలిటీలో
జనసేన హవా..
ఒక స్థానంలో టీడీపీ రెబెల్ గెలుపు!

పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఆధిక్యం

ఇప్పటి వరకు వెలువడిన ఎనిమిది వార్డుల ఫలితాలు

రెండు చోట్ల స్వతంత్ర అభ్యర్థుల గెలుపు 2లో

పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో జనసేన సత్తా చాటుతోంది. మొత్తం 36 వార్డులకు గాను ఇప్పటి వరకు 8 వార్డుల్లో ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో జనసేన 4, టీడీపీ ఒక స్థానంలో జయకేతనం ఎగురవేశాయి. ఒక వార్డులో టీడీపీ రెబెల్ అభ్యర్థి గెలుపొందారు. రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు.

ఏపీ పుర పోరు
కార్పొరేషన్లు, మున్సిపాలిటీలపై కూటమి జెండాల రెపరెపలు

మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం

వైఎస్ జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో టీడీపీ చారిత్రక గెలుపు

విశాఖ, విజయవాడ సహా 10కి పైగా కార్పొరేషన్లు ఎన్డీయే కైవసం

ఒక్క నందికొట్కూరు మున్సిపాలిటీకే పరిమితమైన వైసీపీ 2లో

ఇది ప్రజా విజయమన్న చంద్రబాబు, ఎన్నిక కాదు ఎంపిక అని ఆరోపించిన జగన్



ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి పురపాలక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించింది. దాదాపు అన్ని పట్టణ స్థానిక సంస్థలను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేసింది. మంగళవారం రాత్రి వెలువడిన ఫలితాలు, ఓట్ల లెక్కింపు సరళిని బట్టి తెలుగుదేశం పార్టీ (టీడీపీ), దాని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ దాదాపు అన్ని చోట్లా విజయ దుందుభి మోగించాయి. మంగళవారం ఉదయం 8 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 138 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది.

విశాఖ మేయర్ పీఠం టీడీపీ కూటమి కైవసం..



విశాఖ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న కూటమి

టీడీపీ అభ్యర్థి ముక్కా శ్రావణి ఘన విజయం

వైసీపీ అభ్యర్థి వరుదు కల్యాణిపై 44 వేలకు పైగా ఓట్ల ఆధిక్యం

ఏలూరు కార్పొరేషన్‌ను కైవసం చేసుకున్న జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు 2లో

కుప్పంలో టీడీపీ
క్లీన్ స్వీప్..

మొత్తం 32 వార్డులను కైవసం చేసుకున్న టీడీపీ అభ్యర్థులు

ఫలితాలతో సంబరాల్లో మునిగిన టీడీపీ కార్యకర్తలు 2లో



ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి విజయాల బాటలో పయనిస్తోంది. ముఖ్యంగా, చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు అఖండ విజయం

పుట్టినరోజు నాడే వంగవీటి రాధా
శుభవార్త వింటారు

వంగవీటి రాధాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

రాధా గెలుపుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బలమైన విశ్వాసం

విజయవాడ మేయర్ ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి రాధా ఆధిక్యం 2లో

రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్న విజయవాడ మేయర్ ఎన్నికల ఫలితాలపై డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమి మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ



కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!
జగన్

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై స్పందించిన వైసీపీ అధినేత జగన్

చంద్రబాబు, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్ అంటూ వ్యంగ్యం

ఇవి ఎన్నికలు కాదని, ఏకపక్షంగా జరిగిన సెలక్షన్లని ఆరోపణ

నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రక్రియను హైజాక్ చేశారని విమర్శ

ఎన్నికల సంస్కరణల ఆవశ్యకత స్పష్టమైందని వ్యాఖ్య 2లో



ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న వేళ, వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా జరిగిందని ఆరోపిస్తూ, ఇవి ఎలక్షన్లు కావని, సెలెక్షన్లు అని ఆయన వ్యంగ్యం ప్రదర్శించారు.

ఇది సంబరాలకు కాదు,
సేవకు సమయం



పురపాలిక తీర్పును వినయంతో స్వీకరిస్తున్నామని తెలిపిన మంత్రి లోకేశ్

గత రెండున్నరేళ్ల సుపరిపాలనకు ప్రజలిచ్చిన ఆశీర్వాదమే ఈ విజయమన్న లోకేశ్

గెలుపొందిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు అభినందనలు 2లో

కూటమి పాలనకు ప్రజల పట్టం..

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనంపై పవన్ కల్యాణ్ హర్షం

ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని వెల్లడి 2లో

ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి వైపేనని స్పష్టీకరణ

జనసేనకు బలమైన మద్దతిచ్చిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తామని ధీమా



ఆర్టీజీఎస్, టెక్నాలజీతో తుపానుల గండం గట్టెక్కాం



అర్నబ్, మురసు తుఫాన్లపై ఆర్టీజీఎస్‌లో సీఎం మీడియా సమావేశం

ప్రాణ నష్టం నివారించి, ఆస్తి నష్టం తగ్గించగలిగామన్న చంద్రబాబు

టెక్నాలజీ సాయంతో 90 శాతం కచ్చితత్వంతో అంచనాలు

రికార్డు సమయంలో విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ 2లో

సహాయక చర్యల్లో సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేశారని కితాబు

ఆర్టీజీఎస్, టెక్నాలజీతో తుపానుల గండం గట్టెక్కాం

రాష్ట్రంపై వరుసగా విరుచుకుపడిన అర్నబ్, మురసు తుపానులను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, టెక్నాలజీని వాడుకుంటూ పక్కా ప్రణాళికతో పనిచేయడం వల్లే ప్రాణనష్టాన్ని నివారించగలిగామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుఫాన్ సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం స్పందించిన తీరును ఆయన వివరించారు.తుపాను సహాయక చర్యల్లో భాగంగా రెస్క్యూ, రిలీఫ్, పునరావాసం అనే మూడు కీలక అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామని ఆయన తెలిపారు. “ఈ రెండు తుపానుల గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, గాలుల వేగాన్ని విశ్లేషించుకుంటూ ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు పక్కా సమాచారం అందించగలిగాం. ‘అవేర్‘ (ఆబౌా=జు) వేదిక ద్వారా విశ్లేషించుకుని, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకున్నాం. గాలుల వేగం, వర్షపాతం, వరద నిర్వహణ వంటి అంశాలను 90 శాతం కచ్చితత్వంతో అంచనా వేశాం. ఈ అంచనాలను క్షేత్రస్థాయి వాస్తవాలతో పోల్చి చూసినప్పుడు మా విశ్లేషణ నిజమని తేలింది“ అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ముందస్తు అంచనాల వల్లే ముంపు గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సిబ్బందిని, అవసరమైన పరికరాలను మోహరించగలిగామని ఆయన చెప్పారు. అధికార యంత్రాంగాన్ని ఉన్నతస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు కదిలించి, పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లే వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు తీసుకురాగలిగామని అన్నారు. విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని, రాష్ట్రవ్యాప్తంగా 31 వేల విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 4095 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని సీఎం తెలిపారు. 548 సబ్ స్టేషన్ల నుంచి సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. “సాధారణంగా ఇంతటి నష్టాన్ని పూడ్చడానికి కనీసం 20 రోజులు పడుతుంది. కానీ పక్కా ప్రణాళికతో కేవలం 4 నుంచి 5 రోజుల్లోనే విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టగలిగాం“ అని చంద్రబాబు వివరించారు.

విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉండి పనిచేశారని సీఎం ప్రశంసించారు. కుండపోత వర్షంలోనూ విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారని, కూలిన చెట్లను తొలగిస్తూనే స్తంభాలు వేశారని గుర్తుచేశారు. ఆక్వా చెరువుల్లో పడిపోయిన స్తంభాలను సైతం తిరిగి నిలబెట్టారని, ఈ ప్రక్రియ కోసం పెద్ద ఎత్తున డ్రిల్లింగ్ మిషన్లను వినియోగించామని వివరించారు. ఈ సహాయక చర్యల్లో విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేశారని చంద్రబాబు అభినందించారు. మొత్తం మీద, ముందస్తు అంచనాలు, టెక్నాలజీ వినియోగం, అధికార యంత్రాంగం సమన్వయం, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే తుపానుల ప్రభావాన్ని వీలైనంత త్వరగా అధిగమించి, సాధారణ పరిస్థితులు నెలకొల్పగలిగామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఏపీ పుర పోరు: కార్పొరేషన్లు, మున్సిపాలిటీలపై కూటమి జెండాల రెపరెపలు

ఫలితాలు వెలువడుతున్న కొద్దీ ఎన్డీఏ కూటమి అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కూటమి కైవసం చేసుకోగా, మరో 5 కార్పొరేషన్లలో ఆధిక్యంలో నిలిచింది. వైసీపీ కేవలం ఒక చోట మాత్రమే ఆధిక్యం కనబరిచింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు గాను సుమారు 90% స్థానాలను కూటమి పార్టీలు కైవసం చేసుకున్నాయి. వైసీపీ కేవలం నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.ఆదివారం (నవంబరు 1) నాడు 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు పోలింగ్ జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకారం, మొత్తం 62.16 శాతం పోలింగ్ నమోదైంది. 96,89,061 మంది ఓటర్లకు గాను 60,22,411 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రధాన నగరాల్లోనూ కూటమి విజయకేతనం

రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పొరేషన్ అయిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) మేయర్‌గా టీడీపీకి చెందిన ముక్కా శ్రావణి ఎన్నికయ్యారు. పుణ్యక్షేత్రం తిరుపతి మేయర్‌గా టీడీపీ అభ్యర్థి ఎం. శ్రీనివాస్ ప్రసాద్, గుంటూరు మేయర్‌గా కే. లక్ష్మీ అపర్ణ విజయం సాధించారు. చిత్తూరు కార్పొరేషన్ మేయర్‌గా టీడీపీకి చెందిన కే. హేమలత గెలుపొందారు. మచిలీపట్నం మేయర్‌గా షేక్ అబ్దుల్లా అబిదా (టీడీపీ), కర్నూలు మేయర్‌గా విజయ ప్రత్యూష (టీడీపీ) ఎన్నికయ్యారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు కైవసం చేసుకున్నారు. మరో 17 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. 8 మున్సిపాలిటీలలో చైర్‌పర్సన్‌తో పాటు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీట్ల పంపకంలో భాగంగా 10 కార్పొరేషన్లలో టీడీపీ, రెండింట జనసేన, ఒకచోట బీజేపీ మేయర్ పదవులకు పోటీ చేశాయి.

ఈ ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ కంచుకోట అయిన పులివెందులలో టీడీపీ చారిత్రక విజయం సాధించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో టీడీపీ అన్ని 32 వార్డులను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు గాను సుమారు 90% స్థానాలను కూటమి పార్టీలు కైవసం చేసుకున్నాయి. టీడీపీ 50కి పైగా, జనసేన 15కి పైగా చోట్ల గెలుపొందాయి. వైఎస్సార్‌సీపీ కేవలం నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

ఫలితాలపై నేతల స్పందనఈ ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ, ఇది అభివృద్ధి, సంక్షేమ రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని అన్నారు. 2024 ఎన్నికల తర్వాత కూడా వైసీపీ పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. మరోవైపు, జగన్ స్పందిస్తూ, ఇది ఎన్నిక కాదని, అధికార బలంతో జరిగిన ఎంపిక అని ఆరోపించారు. పోలీసులు, ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరించాయని, పులివెందులలో రీపోల్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పందించారు. “ఈ తీర్పు సంబరాలకు కాదు, సేవ చేయడానికి ప్రజలు ఇచ్చిన ఆదేశం. గత రెండున్నరేళ్ల సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంగా మేము దీనిని వినయంగా స్వీకరిస్తున్నాము. విజయం సాధించిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులందరికీ అభినందనలు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల సమష్టి కృషికి ధన్యవాదాలు. ఇక మా ఏకైక దృష్టి పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడికి సేవ చేయడమే. అహంకారానికి తావులేదు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా నిజమైన బాధ్యత, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి గతంలో కంటే కష్టపడి పనిచేస్తాం“ అని ఆయన ‘ఎక్స్‘లో పోస్ట్ చేశారు.

మరోవైపు, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ ఫలితాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రతి దశలోనూ కూటమి రిగ్గింగ్‌కు పాల్పడిందని ఆయన ఆరోపించారు. కూటమి అక్రమాలకు పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా సహకరించాయని విమర్శించారు.

కూటమి పాలనకు ప్రజల పట్టం..

ఆంధ్రప్రదేశ్ పుర పాలక ఎన్నికల్లో కూటమి పక్షాలు సాధించిన అఖండ విజయంపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపు తమ ప్రభుత్వ పాలనపై పట్టణ, నగర ప్రాంతాల ప్రజలు చూపిన విశ్వాసానికి, ఆమోదానికి నిదర్శనమని ఆయన అభివర్ణించారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఈ ప్రజా తీర్పును ఎంతో అమూల్యమైనదిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పన, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో అనుసరిస్తున్న విధానాలకు ప్రజల నుంచి బలమైన మద్దతు లభించిందని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని విశ్లేషించారు.ఈ సందర్భంగా ప్రత్యర్థి పార్టీపై పవన్ కల్యాణ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన తర్వాత ఆ పార్టీ ఈవీఎంలను నిందించిందని గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు అదే స్థాయిలో కూటమికి అఖండ విజయాన్ని కట్టబెట్టారని అన్నారు. “ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి పక్షానే ఉన్నారని ఈ ఫలితాలతో స్పష్టమైంది“ అని ఆయన తన ప్రకటనలో తేల్చి చెప్పారు. ప్రజా తీర్పును గౌరవించకుండా, కేవలం ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీకి లభించిన బలమైన మద్దతు ఎంతో విలువైనదని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. పలు మున్సిపాలిటీల్లో చైర్మన్, మేయర్ అభ్యర్థులుగా పోటీ చేసిన జనసేన నాయకులు గెలుపొందడం, అనేక చోట్ల భారీ ఆధిక్యాలు కనబరచడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పట్టణ, నగర ప్రాంతాల ప్రజలు జనసేనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోమని, వారి ఆదరణకు అనుగుణంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. కూటమిలోని జనసేన, టీడీపీ, బీజేపీలకు అండగా నిలిచిన ఓటర్లకు, గెలుపొందిన అభ్యర్థులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చారిత్రాత్మక విజయం కోసం అహర్నిశలు శ్రమించిన మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల కృషిని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారం,

ముఖ్యమంత్రి చంద్రబాబు అపారమైన పాలనానుభవంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో మరింత ముందుకు తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన ఈ ఘన విజయం తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలను పునరావృతం చేస్తామనే పూర్తి విశ్వాసం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి, విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి పట్టభద్రులు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి ఉన్నత విద్యావంతుడని, విద్యారంగంపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి అని అన్నారు. ఆయన తండ్రి టైగర్ దామోదర్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప నాయకుడని, అలాంటి త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన సర్వోత్తం రెడ్డికి పట్టభద్రులు ఆశీర్వాదం అందించాలని కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని, అసెంబ్లీలోనూ యూనివర్సిటీ సమస్యలను ప్రస్తావించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 19వ తేదీలోపు యూనివర్సిటీని సందర్శించే అవకాశం ఉందని, ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. గత మూడేళ్లలో వరంగల్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి పట్టభద్రులు ఆలోచనాత్మకంగా ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ.. గత పదేళ్లలో విద్యారంగం ఎదుర్కొన్న నష్టాలను విద్యావంతులు గమనించాలని అన్నారు. ఈ ఎన్నికలు కేవలం ఒక రాజకీయ పార్టీకి సంబంధించినవి మాత్రమే కాదని, రాష్ట్రంలో విద్యా అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు తెలిపే ఎన్నికలని పేర్కొన్నారు. పట్టభద్రులు పనిచేసే నాయకత్వాన్ని గుర్తించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. తాను కూడా విద్యార్థి ఉద్యమాల నుంచి వచ్చిన వ్యక్తినని, కాకతీయ విశ్వవిద్యాలయంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. యూనివర్సిటీలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు, ఖాళీ పోస్టులు, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి సంకల్పంలో భాగంగా విమానాశ్రయం, రహదారులు, వంతెనలు, యూనివర్సిటీ అభివృద్ధికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. తాను కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థినని గర్వంగా చెప్పుకుంటానని, యూనివర్సిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కాంట్రాక్ట్ లెక్చరర్లు, అధ్యాపకులు, విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. విద్యావంతుడైన సర్వోత్తం రెడ్డిని గెలిపిస్తే యూనివర్సిటీ సమస్యలను సమర్థంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగలరని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. కాకతీయ విశ్వవిద్యాలయ సమస్యలను గతంలోనూ ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని, కొన్ని సమస్యల పరిష్కారంపై స్పష్టత వచ్చిందని తెలిపారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మరిన్ని అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందని చెప్పారు. గ్రాడ్యుయేట్లు రాజకీయ పరిస్థితులను, అభ్యర్థి విద్యార్హతలు, సామర్థ్యాన్ని పరిశీలించి ఓటు వేయాలని కోరారు. శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వాలకు ప్రత్యేక పాత్ర ఉందని గుర్తుచేశారు. యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని తెలిపారు. సర్వోత్తం రెడ్డి మంచి కుటుంబ నేపథ్యం, రాజకీయ అనుభవం కలిగిన అభ్యర్థి అని, ఆయనను గెలిపించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి మాట్లాడుతూ.. తాను కాకతీయ విశ్వవిద్యాలయంలో గోల్డ్ మెడలిస్ట్‌గా విద్యాభ్యాసం పూర్తి చేసి, అమెరికాలో ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో రెండు మాస్టర్స్ డిగ్రీలు పొందానని తెలిపారు. ఫైనాన్షియల్ స్ట్రాటజీ, ఇంటర్నేషనల్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత విద్య అనంతరం క్యాపిటల్ వన్ బ్యాంక్‌లో పనిచేసి అమెరికా, కెనడా, లండన్ తదితర దేశాల్లో కార్పొరేట్ రంగంలో పనిచేసిన అనుభవం ఉందన్నారు.

రాజకీయ వ్యవస్థకు, కార్పొరేట్ రంగానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 14 వేల కిలోమీటర్లు ప్రయాణించి పట్టభద్రులను కలిశానని, నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలానికి వెళ్లి సమస్యలను తెలుసుకుంటానని హామీ ఇచ్చారు.కాకతీయ విశ్వవిద్యాల యంలో 489 రెగ్యులర్ పోస్టులు ఉండగా, ప్రస్తుతం 77 మంది మాత్రమే పనిచేస్తున్నారని, ఇంకా 332 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు, పార్ట్‌టైమ్ ఉద్యోగులు, గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యలపై ఇటీవల మంత్రులు, ప్రజాప్రతినిధులతో చర్చించామని చెప్పారు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైన పరిష్కారాల కోసం కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత కూడా అందుబాటులో ఉంటూ ఉద్యోగులు, విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలపై స్వతంత్రంగా తన గళాన్ని వినిపిస్తానని, సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారానికి పోరాడుతానని హామీ ఇచ్చారు.

తన తండ్రి టైగర్ దామోదర్ రెడ్డి, కుటుంబ సభ్యులు ప్రజల కోసం చేసిన త్యాగాలను గుర్తుచేస్తూ, ప్రజల గుండెల్లో సంపాదించిన స్థానమే తమ కుటుంబానికి గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు.

పిఠాపురం మున్సిపాలిటీలో జనసేన హవా..

టీడీపీ రెబెల్ అభ్యర్థి గెలుపు స్థానికంగా సంచలనంగా మారింది.

వార్డుల వారీగా విజేతల వివరాలు: 1వ వార్డు – వజ్రపు వెన్నెల (స్వతంత్ర అభ్యర్థి)
2వ వార్డు – కామేశ్వరి (టీడీపీ) 3వ వార్డు – బొజ్జ వెంకటేశ్వరరావు (జనసేన)
5వ వార్డు – కొత్తపల్లి పద్మ (జనసేన) 6వ వార్డు – శిరీష (జనసేన)
7వ వార్డు – కరణం రుద్రయ్య (జనసేన) 8వ వార్డు – పాలికా పద్మరాణి (స్వతంత్ర అభ్యర్థి) 9వ వార్డు – మోర్తా చిన్నపండు (టీడీపీ రెబెల్).

కుప్పంలో టీడీపీ క్లీన్ స్వీప్.

సాధించారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 32 వార్డులను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కలేదు. కనీసం ఖాతా కూడా తెరవకపోవడంతో ఆ పార్టీకి కుప్పంలో తీవ్ర నిరాశ ఎదురైంది. కుప్పం ఫలితం టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. కుప్పంలో టీడీపీ సాధించిన ఈ ఘన విజయంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ఫలితాలు వెలువడిన వెంటనే పలుచోట్ల బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పుట్టినరోజు నాడే వంగవీటి రాధా శుభవార్త వింటారు: పవన్ కల్యాణ్

తన పుట్టినరోజు నాడే విజయవార్త వింటారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నేడు రాధాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ ఒక ప్రకటన విడుదల చేశారు. “జనసేన నాయకుడు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ జన్మదినం నాడే ఆయన శుభవార్త వింటారు. ఆయన నాయకత్వంలో విజయవాడ నగరం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందనే విశ్వాసం ఉంది. వంగవీటి రాధాకృష్ణ గారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను,“ అని పవన్ కళ్యాణ్ తన సందేశంలో పేర్కొన్నారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో అందరి దృష్టి విజయవాడ మేయర్ పీఠంపైనే నిలిచింది. ఇక్కడ జనసేన–టీడీపీ–బీజేపీ కూటమి తరపున వంగవీటి రాధా బరిలో నిలవగా, వైసీపీ ఒంటరిగా పోటీ చేసింది. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు రంగంలోకి దిగడంతో ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొంది. ప్రస్తుతం వెలువడుతున్న కౌంటింగ్ సరళి ప్రకారం, అధికార కూటమి అభ్యర్థి వంగవీటి రాధా స్పష్టమైన ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అనూహ్యంగా, ఏబీ వెంకటేశ్వరరావు రెండో స్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. వైసీపీ అభ్యర్థి, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మూడో స్థానానికి పరిమితమయ్యారు. దీంతో కూటమి శ్రేణులు సంబరాలకు సిద్ధమవుతున్నాయి. పవన్ కల్యాణ్ ముందుగా చెప్పినట్టే రాధాకు పుట్టినరోజు కానుకగా విజయం దక్కనుందని వారు అభిప్రాయపడుతున్నారు.

కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!


చంద్రబాబు, పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి జగన్ వ్యంగ్యంగా అభినందనలు తెలిపారు. “ప్రతిపక్షానికి పోటీ చేసే అవకాశమే ఇవ్వకుండా ఎన్నికల్లో అద్భుతంగా ఎలా గెలవచ్చో నిరూపించినందుకు చంద్రబాబు టీమ్, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్!“ అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.నామినేషన్ల దగ్గరి నుంచి మొదలుకొని స్క్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ ఏజెంట్ల నియామకం, పోలింగ్ సరళి, పోలింగ్ శాతం, చివరకు కౌంటింగ్ వరకు ప్రతీ దశను అధికార పక్షం హైజాక్ చేసిందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోలేదని, అధికార పార్టీయే వారిని సెలెక్ట్ చేసిందని ఎద్దేవా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశంలో ఎన్నికల సంస్కరణలు ఎంత అవసరమో స్పష్టమవుతోందని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి భారీ విజయం దిశగా దూసుకెళుతుండగా, వైసీపీ అనేకచోట్ల పరాజయం పాలవుతున్న నేపథ్యంలో జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

విశాఖ మేయర్ పీఠం టీడీపీ కూటమి కైవసం..

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి విజయ దుందుభి మోగించింది. రాష్ట్రంలోనే అతిపెద్ద నగరమైన విశాఖపట్నం మేయర్ పీఠాన్ని టీడీపీ అభ్యర్థి ముక్కా శ్రావణి కైవసం చేసుకున్నారు. తన సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి వరుదు కల్యాణిపై ఆమె 44 వేలకు పైగా ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల సరళిని పునరావృతం చేస్తూ, కూటమి అభ్యర్థులు కార్పొరేషన్ ఎన్నికల్లోనూ సత్తా చాటారు.మంగళవారం వెలువడిన ఫలితాల్లో కూటమి ప్రభంజనం స్పష్టంగా కనిపించింది. మొత్తం 120 డివిజన్లు ఉన్న బృహత్ విశాఖ మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో మేయర్ స్థానంతో పాటు, అత్యధిక డివిజన్లను కూడా కూటమి అభ్యర్థులే గెలుచుకున్నారు. దీంతో పాలకవర్గంపై కూటమి పూర్తిస్థాయి పట్టు సాధించింది. ఈ గెలుపుతో విశాఖ నగరంలో టీడీపీ శ్రేణులు, కూటమి కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు.ఈ చారిత్రక విజయం అనంతరం ముక్కా శ్రావణి మీడియాతో మాట్లాడారు. “విశాఖ ఎప్పటికీ తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరోసారి రుజువైంది. నాపై నమ్మకం ఉంచి ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన నగర ప్రజలకు కృతజ్ఞతలు. ఈ గెలుపుతో మాపై బాధ్యత మరింత పెరిగింది. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోము. విశాఖపట్నంను దేశంలోనే నంబర్ వన్ నగరంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం“ అని ఆమె స్పష్టం చేశారు. విశాఖతో పాటు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు కార్పొరేషన్‌లోనూ కూటమి జెండా ఎగరేసింది. ఇక్కడ జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు సత్తా చాటారు. ఆయన వైసీపీ అభ్యర్థిపై 44,665 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించడం విశేషం. మొత్తం మీద, ప్రధాన నగరాల్లో ఘన విజయాలు సాధించడం ద్వారా ప్రజల మద్దతు తమకే ఉందని అధికార కూటమి మరోసారి చాటుకుంది.

ఇది సంబరాలకు కాదు, సేవకు సమయం:

పురపాలిక ఎన్నికల ఫలితాలు సంబరాలు చేసుకోవడానికి కాదని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశమని రాష్ట్ర మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న నేపథ్యంలో, ప్రజా తీర్పును తమ ప్రభుత్వం ఎంతో వినయంతో స్వీకరిస్తోందని, ఈ గెలుపు పట్ల తాము పొంగిపోవడంలేదని ఆయన పేర్కొన్నారు. పురపాలిక ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు.గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమే ఈ విజయమని లోకేశ్ అభివర్ణించారు. ఈ విజయం కోసం సమష్టిగా కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కూటమి తరపున గెలుపొందిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. “ఎన్నికలు ముగిశాయి. ఇక మా ఏకైక లక్ష్యం సేవ మాత్రమే. పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడికి సేవ చేస్తాం. ఇక్కడ అహంకారానికి ఎలాంటి తావులేదు“ అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ అసలైన బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు గతంలో కంటే మరింత కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని, దానిని నిబద్ధతతో నెరవేరుస్తామని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.



ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో..
48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ అమలు..!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

నేటి (నవంబర్ 3) సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 5 సాయంత్రం 5 గంటల వరకు ఆంక్షలు

21 మండలాల్లో నవంబర్ 5న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్

కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 3 : నంది పత్రిక జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు నిశ్శబ్ద కాలం (సైలెన్స్ పీరియడ్) నిబంధనలను కఠినంగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. నవంబర్ 5న పోలింగ్ జరగనున్న 21 మండలాల్లో నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు 48 గంటల పాటు ఎన్నికల ప్రచారంపై నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటలకే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని పూర్తిగా ముగించాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం–1994లోని సెక్షన్ 214 ప్రకారం నిశ్శబ్ద ప్రచార కాలంలో బహిరంగ సభలు, ఊరేగింపులు, ర్యాలీలు, వీధి సభలు, ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని కలెక్టర్ పేర్కొన్నారు. సినిమా, దూరదర్శన్, ఇతర దృశ్య, శ్రవణ మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం కూడా నిషేధమని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.

సామాజిక మాధ్యమాల్లోనూ ప్రచారానికి అనుమతి లేదు..

నిశ్శబ్ద ప్రచార కాలంలో దూరదర్శన్, కేబుల్ ప్రసారాలు, సినిమా ప్రదర్శనలు, బహిరంగ ప్రదేశాల్లో దృశ్య శ్రావణ మాధ్యమాల ద్వారా రాజకీయ ప్రచారం చేయరాదని కలెక్టర్ తెలిపారు. సామాజిక మాధ్యమాలు, ఇ-పేపర్స్, బల్క్ మెసేజీలు, వాయిస్ మెసేజీల ద్వారా కూడా ప్రచారం నిషేధమని స్పష్టం చేశారు. మీడియా ధ్రువీకరణ కమిటీ అనుమతి పొందిన ప్రకటనలు సైతం ఈ 48 గంటల సమయంలో ప్రసారం చేయరాదని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలపై నిరంతరం నిఘా ఉంచి ఉల్లంఘనలను గుర్తించాలని ఆదేశించారు.

వాహనాలు, లౌడ్‌స్పీకర్ల వినియోగంపై ఆంక్షలు..

నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల తర్వాత ఎన్నికల ప్రచార వాహనాలు, లౌడ్‌స్పీకర్ల వినియోగానికి ఇచ్చిన అనుమతులు రద్దవుతాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగించే వాహనాలు, ధ్వనివర్ధక పరికరాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ రోజున ప్రతి అభ్యర్థి తన వ్యక్తిగత ప్రయాణానికి ఒక్క వాహనాన్ని మాత్రమే వినియోగించుకోవచ్చని, దానికి సంబంధిత అధికారి జారీ చేసిన అనుమతి పత్రాన్ని వాహనం ముందు అద్దంపై ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లను ఉచితంగా వాహనాల్లో తరలించడం ఎన్నికల నిబంధనల ఉల్లంఘనగా పరిగణించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బయటి వ్యక్తులు ఎన్నికల ప్రాంతాలను విడిచి వెళ్లాలి...

పోలింగ్ జరిగే గ్రామీణ స్థానిక సంస్థల పరిధిలో ఓటర్లు కాని రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ఇతర వ్యక్తులు నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల తర్వాత అక్కడ ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు, పోలీసులు వసతి గృహాలు, కల్యాణ మండపాలు, సామాజిక భవనాలు, అతిథి గృహాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను పరిశీలించాలని సూచించారు.

మద్యం విక్రయాలు, పంపిణీపై నిషేధం..

నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 4వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు, అలాగే ఓట్ల లెక్కింపు రోజున సంబంధిత ఎన్నికల ప్రాంతాల్లో మద్యం విక్రయాలు, పంపిణీ పూర్తిగా నిషేధమని కలెక్టర్ తెలిపారు. మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలని, అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిబంధనలు..

పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల లోపల, 100 మీటర్ల పరిధిలో ఓట్ల కోసం ప్రచారం చేయడం, కరపత్రాలు, బ్యానర్లు ప్రదర్శించడం నిషేధమని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో అభ్యర్థులు ఎన్నికల బూత్‌లు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా ముందస్తు అనుమతితో మాత్రమే పరిమిత ఏర్పాట్లతో బూత్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భద్రత కలిగిన వ్యక్తులు తమ భద్రతా సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాల లోపలికి లేదా 100 మీటర్ల పరిధిలోకి ప్రవేశించరాదని తెలిపారు.

ఉల్లంఘనలపై కఠిన చర్యలు...



ఎన్నికల నిబంధనల అమలుకు ప్రత్యేక బృందాలు, తనిఖీ బృందాలు, నిఘా బృందాలను రంగంలోకి దించాలని అధికారులను ఆదేశించారు. నగదు, మద్యం, బహుమతుల పంపిణీ, అనధికార వాహనాల వినియోగం, బయటి వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. నిబంధనల ఉల్లంఘనలను తేదీ, సమయంతో సహా చిత్రీకరించి, సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పోలీసు అధికారులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఉత్తర్వుల ప్రతులను పోలింగ్ కేంద్రాలు, సంబంధిత కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. నిబంధనల అమలుపై నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా పోలీసు అధికారికి కూడా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో నిబంధనలు కఠినంగా అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

21 మండలాల్లో 599 పోలింగ్ కేంద్రాలు...

జిల్లాలోని 21 మండలాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 599 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఏడు మండలాల్లో జెడ్పీటీసీ స్థానాలకు మాత్రమే, ఐదు మండలాల్లో ఎంపీటీసీ స్థానాలకు మాత్రమే, మిగిలిన తొమ్మిది మండలాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని వివరించారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రచురించిన ప్రత్యేక గ్రంథంలో శ్రీశైల విశేషాలు



శ్రీశైలం సెప్టెంబర్03(నంది పత్రిక) భారత ప్రభుత్వ హోంమంత్రిత్వశాఖకు చెందిన భాషావిభాగం వారు ప్రచురించిన ప్రత్యేక గ్రంథములో శ్రీశైలమహాక్షేత్రం విశేషాలు తెలిపే ప్రత్యేక వ్యాసం ప్రచురితమైందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు తెలిపారు. కేంద్ర హోంమంత్రిత్వశాఖలోని భాషావిభాగం వారు "శివ: అనాదిహై అనంత్‌హై" అనే గ్రంథాన్ని ప్రచురించడం జరిగిందన్నారు. ఈ గ్రంథములో శివతత్వంపై బహుముఖ కోణాలలో పలు ప్రత్యేక రచనలు ప్రచురించబడ్డాయన్నారు. ఈ గ్రంథంలో శ్రీశైలక్షేత్ర విశేషాలు తెలియజెబుతూ తాను రచించిన ప్రత్యేక వ్యాసం ప్రచురించబడిందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ గ్రంథాన్ని గౌరవనీయ కేంద్ర హోంశాఖా మంత్రివర్యులు శ్రీ అమిత్‌షా సెప్టెంబరు 14వ తేదీన నవీముంబైలో జరిగిన అఖిలభారత 6వ భాష సదస్సు నందు ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక వ్యాసంలో శ్రీశైల సంబంధి పలు విశేషాలను తాను వివరించడం జరిగిందన్నారు. మరెక్కడాలేని విధంగా శ్రీశైలమహాక్షేత్రంలో జ్యోతిర్లింగం, మహాశక్తిస్వరూపం ఒకే ఆలయ ప్రాంగణంలో కొలువై వుండడం, ఇలకైలాసంగా ప్రసిద్ధమైన శ్రీశైలానికి అనాదిక్షేత్రమనే ప్రసిద్ధి ఉండడం, వైదిక కార్యక్రమాలలో శ్రీశైలక్షేత్రాన్ని కేంద్రంగా చేసుకుని సంకల్పాలను చెప్పుకోవడం, శ్రీస్వామిఅమ్మవార్ల ఆవిర్భావం, శ్రీశైలభౌగోళిక స్వరూపం, శ్రీశైలఅడవుల్లోని అరుదైన వృక్ష సంపద, శ్రీశైలక్షేత్ర చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలకు చెందిన అంశాలు, క్షేత్ర దర్శనీయ స్థలాలు మొదలైన అంశాలను తాను ఈ వ్యాసములో క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. హిందీలో ప్రచురితమైన ఈ గ్రంథం వలన శ్రీశైలమహాక్షేత్రానికి దేశవ్యాప్తంగా ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలో మరింత ప్రచారం లభించే అవకాశం ఉందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అన్నారు.

బాల్య వివాహరహిత భారత్ పై అవగాహన



బనగానపల్లె నవంబర్ 3నంది పత్రిక బాల్య వివాహరహిత భారత్ అనే కార్యక్రమం పై బనగానపల్లె లో కేజీబీవీ పాఠశాల లో ఇన్చార్జి సిడిపిఓ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో బాలల సంరక్షణ వివాహం నుండి చట్టపరమైన సంరక్షణ, సామాజిక పని లో ఔట్రీచర్ వర్కర్ తదితర అంశాలు మరియు బాల్యవివాహాలపై పోక్సో చట్టం తదితర విషయాలపై బాలికల సంరక్షణ రక్షణ కొరకై బాలల సంరక్షణ విభాగం ముఖ్య ప్రాధాన్యత ఇస్తుందని బాలికలకు అవగాహన కల్పించారు . కార్యక్రమం లో బనగానపల్లె సూపర్వైజర్లు లక్ష్మి శైలజ, పద్మావతమ్మ పాల్గొన్నారు.

కలసపాడులో జనసేన విస్తృత ప్రచారం..
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు
జనసేన జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



కలసపాడు, నవంబర్ 03 (నంది పత్రిక):మండలంలో జనసేన పార్టీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా కొనసాగుతోంది. జనసేన జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి భవనాసి విద్యావతిని పరిచయం చేస్తూ, గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జనసేన కడప పార్లమెంట్ కోర్ కమిటీ నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యలపై పోరాటం, సామాన్య ప్రజలకు అండగా నిలవడం, యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.రాజకీయాలు కేవలం పదవుల కోసం కాకుండా ప్రజలకు సేవ చేసే వేదికగా ఉండాలన్న పవన్ కళ్యాణ్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని లక్ష్మయ్య వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు నిరంతరం అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చే హామీలతో పాటు, ఎన్నికల అనంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , శీలంశెట్టి లక్ష్మయ్య సతీమణి శీలంశెట్టి విజయలక్ష్మి (జనసేన వీర మహిళ) నవీన్, కలసపాటి సాయికుమార్, కర్నాటి వెంకటేశ్వర్లు, సత్రం నారాయణ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరులో
ప్రచారపు జోరు పెంచిన తులసి రెడ్డి





బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 3: ఎన్నికల ప్రచార పర్వానికి బుధ వారం తె రపడనున్నడంతో బండి ఆత్మకూరు మండలం నుండి తెలుగుదేశం పార్టీ తరపున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డి ఎన్నికల ప్రచార జోరును పెంచారు. బండి ఆత్మకూరులో ఉదయం నుండి తులసి రెడ్డి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో పాటు జనసేన నాయకులు అందరూ కలిసి తులసి రెడ్డి ప్రచార కార్యక్రమానికి అండగా నిలుస్తూ ప్రచార పర్వంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి ప్రజలు తనను ఆశీర్వదించాలని తులసి రెడ్డి అభ్యర్థిస్తున్నారు. బండి ఆత్మకూరు వన్ నుండి ఎంపీటీసీ అభ్యర్థి స్థానానికి పోటీ చేస్తున్న బైరెడ్డి లక్ష్మిరెడ్డి తో కలిసి ప్రచారం చేశారు. గ్రామంలోని సంత మార్కెట్, పెద్ద దేవాలయం, మఠంపేట, ప్రాంతాలలో పర్యటించి, ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. తులసి రెడ్డి ప్రచారంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తూ ఉండటంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ జాకీర్ ఖాన్, మాజీ సర్పంచ్ నందయ్య, జనసేన నాయకుడు సురేష్, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొదుపు మహిళలతో భేటీ గ్రామంలోని పొదుపు సంఘాల మహిళలతో జడ్పిటిసి అభ్యర్థి తులసి రెడ్డి భేటీ అయ్యారు. ప్రభుత్వం మహిళల కోసం చేస్తున్న అభివృద్ధి పనులను గురించి వారికి వివరించారు. రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వం మహిళా రంగానికి పెద్ద పీట వేసే పరిస్థితులు వస్తాయని వారికి చెప్పారు. తనను జడ్పిటిసి అభ్యర్థిగా మహిళలందరూ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారం, అండదండలతో బండి ఆత్మకూరు మండలాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని మహిళలకు తులసి రెడ్డి వివరించారు.



ఎన్నికల వేళ మద్యం దుకాణాలపై నిఘా
పోరుమామిళ్లలో రెండు వైన్ షాపులు 48 గంటల పాటు మూసివేత



పోరుమామిళ్ల నవంబర్ 3 (నంది పత్రిక):కడప జిల్లా పోరుమామిళ్ల నవంబర్ 03ప్రజావాణి మండల పరిధిలోని ఈదలపల్లెలో జరుగుతున్న ఎంపీటీసీ ఉప ఎన్నిక (లేదా ఎన్నికల) సందర్భంగా స్థానిక యంత్రాంగం, ఎక్సైజ్ అధికారులు భద్రతను, పర్యవేక్షణను తీవ్రతరం చేశారు. ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయడంలో భాగంగా మంగళవారం అధికారులు కీలక చర్యలు చేపట్టారు. ఈదలపల్లె పోలింగ్ బూత్‌కు దాదాపు రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న రెండు ప్రముఖ వైన్ షాపులను ఎక్సైజ్ అధికారులు సీజ్ (రద్దు/మూసివేత) చేశారు.ఎన్నికల ప్రశాంత వాతావరణానికి విఘాతం కలగకుండా, ఓటర్లను మద్యం వైపు ఆకర్షించకుండా చూసేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల పరిసరాల్లోని మద్యం దుకాణాలను మూసివేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే పోరుమామిళ్ల పట్టణంలోని పాత సినిమా థియేటర్ సమీపంలో ఉన్న "స్వప్న వైన్స్" మరియు గాంధీ బొమ్మ కూడలి వద్ద ఉన్న మరొక వైన్ షాపును ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి, సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఈదలపల్లె ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఈ రెండు మద్యం దుకాణాలను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసి ఉంచాలని, ఈ సమయంలో ఎలాంటి విక్రయాలు జరిపినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలు ముగిసే వరకు ఎక్సైజ్ సిబ్బంది నిరంతరం నిఘా కొనసాగిస్తారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది మరియు పోలీసులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ నిద్రపోతున్న పోస్టర్లు..
కోల్‌కతా సాల్ట్ లేక్ లో కలకలం!



లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని కోల్‌కతాలో వెలసిన పోస్టర్లు రాజకీయంగా కలకలం రేపాయి. నగరంలోని సాల్ట్ లేక్ ప్రాంతంలో మంగళవారం ఉదయం ఈ పోస్టర్లు దర్శనమిచ్చాయి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగా రాహుల్ గాంధీ నిద్రపోతున్నట్లుగా ఉన్న చిత్రాలను ముద్రించి, "దేశ్ కీ నేతా ఐసా హో? (దేశ నాయకుడు ఇలాగేనా ఉండేది?)" అనే నినాదాన్ని వాటిపై జోడించారు. అయితే, ఈ పోస్టర్లను ఎవరు అంటించారనే దానిపై స్పష్టత లేదు. ఇప్పటివరకు ఏ వ్యక్తి గానీ, సంస్థ గానీ దీనికి బాధ్యత వహించలేదు. ఈ పోస్టర్లలో రాహుల్ గాంధీకి సంబంధించిన రెండు వేర్వేరు చిత్రాలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆయన పార్లమెంట్‌లో చెంపలకు చేతులు ఆనించుకుని కళ్లు మూసుకుని ఉండగా, మరో చిత్రంలో సీటులో వెనక్కి వాలి కూర్చుని ఉన్నారు. ఈ చిత్రాల ద్వారా, రాహుల్ సభా కార్యక్రమాల సమయంలో నిద్రపోతున్నారని చెప్పే ప్రయత్నం జరిగింది.దేశంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు (ఎస్ఐఆర్) వ్యతిరేకంగా, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ ఢిల్లీలో విపక్షాలను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమం చేస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. మరోవైపు, బీజేపీ దేశవ్యాప్తంగా 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకత్వాన్ని తొలగించండి' పేరుతో కౌంటర్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా సోమవారం కోల్‌కతాలో బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ నేతృత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ పాలన నుంచి విముక్తి లభించినట్లే, ఢిల్లీకి కూడా రాహుల్ గాంధీ నుంచి త్వరగా విముక్తి కలగాలని ఆయన వ్యాఖ్యానించారు.

మంగళవారం సిలిగురిలో జరిగిన ర్యాలీలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా నుంచి అక్రమ చొరబాటుదారులను తొలగించేందుకు ఎన్నికల సంఘం ప్రయత్నిస్తుంటే, వారిని కాపాడేందుకు మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.





ప్రజలను ఇబ్బంది పెట్టారో ఖబర్దార్!

లింగాపురం బహిరంగ సభలో ఎమ్మెల్యే బుడ్డా హెచ్చరిక

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 3: గ్రామాలలో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూస్తే! ఊరుకోను! ఖబర్దార్! అంటూ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే బుడ్డా పాల్గొని ప్రసంగించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో వైసిపి నాయకులు చిచ్చులు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అటువంటివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోను అని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో వైసిపి అధికారంలోకి వస్తుందని నాయకులు కలలు కంటున్నారని, ఎట్టి పరిస్థితులలోనూ మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నొక్కి చెప్పారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసేందుకు 76 ఏళ్ల వయసు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కొరకు ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ సహకారంతో రెండున్నర సంవత్సరాల కాలంలో గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో రెండున్నర సంపత్సరాలు కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, ప్రజల అండ దండలతో గ్రామాలలో మరిన్ని అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని బుడ్డా పేర్కొన్నారు. గ్రామాలలో ప్రశాంతంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిక మేరకు, ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పుడు, వైసీపీ నాయకులు ఎన్నో దౌర్జన్యాలు చేశారని, తమ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వెళ్తే వాటిని చించి వేసిన సంఘటనలను గుర్తు చేశారు. వారిలా దౌర్జన్యం చేసే సంస్కృతి తెలుగుదేశం పార్టీలో లేదని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాజకీయ పక్షపాతం లేకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని బుడ్డా పేర్కొన్నారు. ఐదేళ్ల వైసిపి పరిపాలనలో ప్రజలకు ఏమి చేశారో , సమాధానం చెప్పాలని బుడ్డా ప్రశ్నించారు. గ్రామాలలో ప్రజలకు ఎన్నో విధాలుగా మంచి పనులు చేస్తున్నప్పటికీ, వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం లాంటి ఎన్నో సంఘటనలను చూడడం జరిగిందని అన్నారు. వైసీపీ నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నప్పటికీ మౌనంగా ఉన్నానని, గ్రామాలు ప్రశాంతంగా ఉండాలన్న కారణంతోనే ఓపిక వహిస్తున్నానని బుడ్డా అన్నారు. తాను అధికారంలో ఉన్న లేకపోయినా రైతు సంక్షేమం కొరకు కృషి చేశానని చెప్పారు. 2018లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు, బండి ఆత్మకూర్ మండల సర్వ సభ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే దగ్గరకు రైతులు వెళ్లి అడిగితే, పంటలు వేసుకొండి అని చెప్పిన తర్వాత రెండు నెలల వరకు ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి పత్తా లేకుండా పోయారన్న విషయాన్ని గుర్తు చేశారు. తర్వాత వైసీపీ పార్టీకి చెందిన చాలామంది నాయకులే తన వద్దకు వచ్చి నీళ్లు కావాలని ప్రాధేయపడిన సంగతిని కూడా గుర్తు చేశారు. ఈ విషయంపై అధికారులతో గట్టిగా మాట్లాడి రైతులకు నీళ్లు ఇప్పించడం జరిగిందని బుడ్డా పేర్కొన్నారు. ప్రస్తుతం ఎల్లినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, కాస్త కూర్చో వర్షాలు పడిన కారణంగా శ్రీశైలం రిజర్వాయర్ నుండి వెలుగోడు రిజర్వాయర్ ద్వారా నీళ్లు ఇప్పించి రైతులకు మేలు చేయడం జరిగిందని అన్నారు.

అభివృద్ధికి లింగాపురం గ్రామమే సాక్ష్యం

అభివృద్ధి పనులు జరిగాయని చెప్పేందుకు లింగాపురం గ్రామమే సాక్ష్యం అని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కోటి 30 లక్షల రూపాయలతో గ్రామంలో సిమెంటు రోడ్లు నిర్మించడం జరిగిందని అన్నారు. మరో 40 లక్షల రూపాయలను మంచినీటి పనులకు కేటాయించడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు మీకు కనపడలేదా అంటూ వైసీపీ నాయకులను ప్రశ్నించారు. మా ప్రభుత్వ హయాంలో అన్ని సంక్షేమ పథకాలలోనూ వైసీపీ నాయకులు లబ్ధి పొందుతున్నారని అన్నారు. మా ప్రభుత్వ హయాంలోనే తెలుగు తెలుగు గంగ కాలువ ద్వారా మీరు పంటలు పండించుకోలేదా అంటూ వైసీపీ నాయకులను ప్రశ్నించారు. ఒకవైపు ప్రభుత్వం నుండి పథకాలు పొందుతూనే మాపై విమర్శలు చేసేందుకు మీకు సిగ్గుండాలి అంటూ అసహనం వ్యక్తం చేశారు. మీకు అంత రోషం ఉంటే, మేము వేసిన సిమెంటు రోడ్లలో తిరగవద్దు, ప్రభుత్వ పథకాలు తీసుకోవద్దు, ఉచిత బస్సులలో మీ మహిళలు ప్రయాణం చేయవద్దు, పెన్షన్లు తీసుకోవద్దు అంటూ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు మంచి జరగాలని, రైతులు బాగుండాలన్న ఉద్దేశంతో మౌనంగా ఉన్నానని, దీనిని అలుసుగా తీసుకోవద్దని వైసీపీ నాయకులను హెచ్చరించారు. అధికారంలో ఉన్నా లేకపోయినా, బుడ్డా ఎవరికీ భయపడడని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన మంచి పనులను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలలో మండల జడ్పిటిసి సభ్యుడుగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డిని, ఎంపీటీసీ సభ్యురాలుగా పోటీ చేస్తున్న షేక్ షాహిదాను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బుడ్డా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి అభ్యర్థి తాతిరెడ్డి తులసిరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, యువ నాయకుడు మనీష్ రెడ్డి, బాబు తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఖలెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే వేగవంతం చేయాలివిక్టర్ మనోహర్ ఫిజియోథెరపిస్ట్



ఐద్వేల్ నవంబర్ 3 (నంది పత్రిక):బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా సమావేశానికి డాక్టర్ విక్టర్ మనోహర్ ఫిజియోథెరపిస్టు హాజరై లెప్రసీ డిటెక్షన్ క్యాంపెయిన్ సర్వే వేగవంతం చేయాలని ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో విక్టర్ మనోహర్ ఫిజియోథెరపిస్టు మాట్లాడుతూ 2027 సంవత్సరానికి లప్రసికేసు నిర్మూలన చేయాలని అదేవిధంగా అనుమానిత కేసులను ఎక్కువగా గుర్తించి ముఖ్యంగా చిన్నపిల్లలు, వయోవృద్ధులలో అంగవైకల్యం లేకుండా కాపాడాలని ఆశ మరియు ఆరోగ్య సిబ్బంది కి ఆదేశించడం అయినది అదేవిధంగా హెచ్ఐవి ఎయిడ్స్ మరియు క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ యాక్టివ్ సర్వేలన్స్ పాల్గొని ఒకరి నుంచి ఒకరికి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారామెడికల్ ఆఫీసర్ శంభో ప్రసాద్ మాట్లాడుతూ లెప్రసీ కేసు లక్షణాలు మరియు వ్యాప్తి చెంది విధానం గురించి వివరించడమైనది. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణలో భాగంగా తల్లి బిడ్డలకు వ్యాధి నిరోధక టీకాలు మరియు గర్భిణీ స్త్రీల సంరక్షణ బాలింతల సంరక్షణ చేయాలని ఆశ అజెండా ప్రకారము పుట్టినరోజు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు నిమోనియా గురించి బరువు,ఎత్తు సరైన సమయం వ్యాధినిరోధక టీకాలు ఇప్పించి సంవత్సరంలోపు పిల్లలు మరణాలు అరికట్టాలని అదేవిధంగా హోమ్ బేస్డ్ నియోనేటల్ కేర్ మరియు హోమ్ బేస్డ్ యంగ్ చిల్డ్రన్స్ ను ఈ- ఆశ యాప్ లో ప్రతిరోజు అప్డేట్ చేసి సురక్షితమైన ఆరోగ్యం గా ఉంచుతారని అదేవిధంగా గర్భిణీ స్త్రీల నమోదు బాలింతల సంరక్షణ కష్టతరం అయిన గర్భిణీ స్త్రీలను నమోదు చేసి మాతా శిశు సంరక్షణ చేయాలని మాతృ మరణాలు శిశు మరణాలు లేకుండా చూడాలని ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని పేర్కొనడమైనది అదేవిధంగా అయోడిన్ చిన్నపిల్లల్లో లోపాల్ లేకుండా చూడాలని ఇడెడ్ సాల్ట్ పై ప్రాముఖ్యతను గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తుకో పైన పబ్లిక్ ప్రదేశం లోనూ మరియు ఆసుపత్రి నందు పొగతరగటం నేరమని ప్రజలకు అవగాహన కల్పించాలని బ్రిక్స్ ప్రోగ్రాము లో మేరా లైఫ్ ఒకటో తారీకు నుంచి ఏడో తారీఖు వరకు వివిధ కార్యక్రమాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు ఇవ్వడమైనది ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సులోచి విలేజి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏఎన్ఎంస్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

వ్యవసాయ ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా

వ్యవసాయ అవసరాల కోసం వినియోగించాల్సిన ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా చేపడుతున్న వారిపై భూపాలపల్లి రవాణాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. వ్యవసాయ ట్రాక్టర్లను కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తూ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. పట్టణంలోని మంజూరు నగర్, బాంబులగడ్డ ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అవసరాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తూ మట్టి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మూడు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేశారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఫహీమ సుల్తానా, శ్రీనివాస్ పాల్గొన్నారు. వ్యవసాయ ట్రాక్టర్లను వాణిజ్య రవాణాకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై తనిఖీలు కొనసాగిస్తూ చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

“గ్రామీణ విద్యార్థుల భవితకు బంగారు బాటలు...

సేవా యజ్ఞంలో హరిత ఫౌండేషన్ “





18 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సంస్థ

కాశినాయన, నవంబర్ 3 (నంది పత్రిక):పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని... ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా ఎదగాలి... అని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విజ్ఞానవంతులుగా, ప్రతిభావంతులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..అనే గొప్ప ఆశయంతో డాక్టర్ ఫణి రాజకుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్18 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విశేష విద్యా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ బండి పరిమళ జ్యోతి ఆధ్వర్యంలో మారుమూల మండలాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం మై వాయిస్ ప్రోగ్రాం – విద్యార్థులలో భయాన్ని పోగొట్టి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో వక్తృత్వపు పోటీలను నిర్వహించి విద్యార్థులకు నగదు బహుమతులను, మేమేంటోలను, సర్టిఫికెట్స్ ని అందించును. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులకు అభ్యసన, ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, పరిశోధన ఆసక్తి, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం ను రోబోటిక్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు రోబోటిక్స్ పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తూ ప్రయోగాత్మక అవకాశం కల్పిస్తున్నారు. భవిష్యత్తులో వారు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఈ కార్యక్రమాలు దోహదపడుతాయి. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించేందుకు వి లవ్ రీడింగ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సుమారు 50 వేల విలువైన పుస్తకాలతో కూడిన లైబ్రరీలను అందిస్తున్నారు. దీనివల్ల విద్యార్థులలో పఠనాభిరుచి, భాషా పరిజ్ఞానం, విజ్ఞానం పెంపొందుతున్నాయి. విద్యార్థులకు విద్యా సామాగ్రిని, ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ ను, డ్రాయింగ్ బుక్స్ ను, స్టేషనరీ పంపిణీ చేస్తూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీస్తోంది. క్రీడా వస్తువులను పంపిణీ చేసి ఆటల పట్ల ఆసక్తిని పెంపొందిస్తోంది. పుస్తకాలలోని విజ్ఞానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవాలని విద్యార్థులను ఇస్రో, శ్రీహరికోట, జంతు ప్రదర్శనశాల, వంటి విజ్ఞాన కేంద్రాలకు విహారయాత్రలకు తీసుకెళ్తున్నారు ఈ ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు కొత్త విషయాలను తెలుసుకుని అవకాశం కల్పిస్తున్నారు. ప్రపంచమంతా పచ్చదనంతో కలకలలాడాలని ఉద్దేశంతో ఈ సంస్థకు హరిత ఫౌండేషన్ అని పేరు పెట్టడం జరిగింది. పాఠశాలల్లో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తున్నారు నాటిన మొక్కలను విద్యార్థులకు దత్తతగా ఇచ్చి వాటి





సంరక్షణ బాధ్యతను వారికే అప్పగించడం ద్వారా చిన్ననాటి నుండే పర్యావరణం పరిరక్షణపై బాధ్యతను పెంపొందిస్తున్నారు. పేద విద్యార్థుల జీవితాల్లో విద్యా వెలుగులు నింపుతూ... గ్రామీణ ప్రాంతాల్లో విజ్ఞానజ్యోతి లను వెలిగిస్తూ... పర్యావరణ పరిరక్షణకు పునాదులు వేస్తూ... హరిత ఫౌండేషన్ సాగిస్తున్న 18 ఏళ్ల సేవా ప్రస్థానం మరెందరో విద్యార్థుల భవిష్యత్తుకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం ...సేవే పరమావధి అమెరికాలో నివసిస్తున్నప్పటికీ డాక్టర్ ఫణి రాజ కుమార్ గారు నిరంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధి గురించి ఆలోచిస్తూ, వారికి మరెన్నో వినూత్న కార్యక్రమాలను అందించాలనే సంకల్పంతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. హరిత ఫౌండేషన్ సంస్థ నిర్వహించే ఈ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి అంటూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని ప్రభుత్వ పాఠశాలల్లోని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు విద్యార్థులు, తల్లిదండ్రులు డాక్టర్ కాటూరు ఫణి రాజకుమార్ గారికి హరిత ఫౌండేషన్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

బ్రిక్స్ జీవనశైలితో ఆరోగ్యకరమైన సమాజం :

డాక్టర్ కాంతారావు నాయక్



శిరివెళ్ల:-(నంది పత్రిక) మూడవ తేదీ మంగళవారం నాడు స్థానిక ఆసుపత్రిలో డాక్టర్ ముఖేష్ మరియు డాక్టర్ అంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రోగ్రాం మరియు మానిటరింగ్ అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడారు.

ఆరోగ్యకరమైన స్థిరమైన సమాజ నిర్మాణమే బ్రిక్స్ జీవనశైలి లక్ష్యమని తెలిపారు.

ఆధునిక జీవనశైలిలో వస్తున్న మార్పుల వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగి పోతున్నాయని బ్రిక్స్ జీవనశైలి వారోత్సవాల ద్వారా సాంప్రదాయ జీవన విధానాలను పర్యావరణ రహిత పద్ధతులను ప్రతి ఒక్కరి రోజు వారి జీవితంలో భాగం చేయడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. బ్రిక్స్ జీవన శైలిలో భాగంగా ఆరోగ్యం పై అవగాహన యోగా పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నియోగాన్ని తగ్గించడం విద్యుత్ పొదుపు నీటి సంరక్షణ అలవర్చుకోవాలని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించి బ్రిక్స్ జీవనశైలి ప్రోత్సహించాలని తెలిపారు. తదనంతరము జిల్లా పొగాకు రహిత కార్యక్రమ కోఆర్డినేటర్ డిసిహెచ్ వీరన్న మాట్లాడుతూ పొగాకు రహిత ప్రచారం అనేది సిగరెట్లు బీడీలు, గుట్కాలు ఈ సిగరెట్ల బారిన పడకుండా కాపాడడానికి వారిలో ఆరోగ్యం పై అవగాహన పెంచడానికి ప్రభుత్వం ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించే ఒక విశిష్ట కార్యక్రమం అని తెలిపారు పొగాకు అలవాటును మాన్పించడానికి ఉచిత కౌన్సిలింగ్ మరియు చికిత్స అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఆరోగ్య సిబ్బంది పొగాకు రహిత సమాజం కోసం ప్రజల్లో అవగాహన కల్పించి బాధితులను జిజిహెచ్ కు రెఫర్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పిహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవికిషోర్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఎం ఎల్ హెచ్ పి లు స్టాప్ నర్సులు ఫార్మసిస్ట్ లాబ్ టెక్నీషియన్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ మోసం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి



మహానంది నవంబర్ 03 (నంది పత్రిక): గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలు,గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రజలను కోరారు.మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్సీపీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరిగిందని అన్నారు.వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, గత ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలను ప్రజలు గమనించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజా మద్దతును చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలేపల్లి నాగేంద్ర కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణి



ఆళ్లగడ్డ ప్రతిని నవంబర్ 3, నంది పత్రిక అవొపా వారి శాశ్వత సేవానిధి కార్యక్రమం లో భాగంగా కీర్తిశేషులు పోలేపల్లి నాగేంద్ర కుమార్ జ్ఞాపకార్థంగా వారి తల్లిదండ్రులు పోలేపల్లి సుబ్బలక్షమ్మ సత్యనారాయణ మంగళవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని బత్తలూరు ఎంపిపి పాఠశాల అండ్ ఎంపిపి ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు ఈ సందర్భంగా పోలేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తమ స్వగ్రామమైన బతుకులు లో తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు తమ కుమారుని జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు విద్యార్థులు కూడా మంచి చదువులు చది ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అవొపా అధ్యక్షులు టి. సత్యనారాయణ, చీఫ్ కన్వీనర్ వెంకటసుబ్బయ్య, విద్యానిధి చైర్మన్ కృష్ణమూర్తి, సభ్యులు వెంకటేష్, దాత పోలేపల్లి సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



జూపాడుబంగ్లా లో కేంద్ర కరువు బృందం పర్యటన

కరువు కాటుతో కుదేలైన రైతులను ఆదుకోవాలి

రైతులకు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి

కేంద్ర కరువు బృందానికి సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ వినతిపత్రం



జూపాడు బంగ్లా నవంబర్ 3 (నంది పత్రిక) మండల పరిధిలోని మండ్లేము పోలిమేరలో మంగళవారం వ్యవసాయ ఏడీఏ గిరీష్ ఆధ్వర్యంలో రైతులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో పంట కరువు పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర కరువు అంచనా బృందానికి సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ప్రతినిధులు రైతుల సమస్యలపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ ఏడాది తీవ్ర వర్షాభావం కారణంగా వరి, పత్తి, మిరప, శనగ, జొన్న, సజ్జ తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. వేలాది మంది రైతులు పెట్టుబడులు కూడా తిరిగి రాని దుస్థితిలో ఉన్నారని, పశువులకు మేత లేక రైతు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. రైతుల పరిస్థితిని కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన నష్టాన్ని అంచనా వేయాలని కేంద్ర బృందాన్ని కోరారు. పంటల నష్టాన్ని వెంటనే గుర్తించి ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, పంట బీమా పరిహారాన్ని ఆలస్యం లేకుండా అందించాలని, పశుగ్రాసం, తాగునీటి సౌకర్యాలను అత్యవసరంగా కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కరువు ప్రభావిత మండలాలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి ప్రత్యేక సహాయ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. రైతుల ప్రాణాలను, వ్యవసాయాన్ని కాపాడే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ సమస్యలను నేరుగా కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లగా, లిబరేషన్ పార్టీ నాయకులు, గుంపుల వెంకటేశ్వర్లు పిక్కిడి మాధవ నాయుడు ఒడ్డే శ్రీరాములు షేక్ బేబీ నవ్య సాని కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మూడు ఓట్లే.. గెలుపు మాత్రం టీడీపీదే!

వైసీపీ మాజీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిపై బోయ కేశమ్మ ఘన విజయం.

ఈ విజయాన్ని వార్డు ప్రజలకు అంకితం చేస్తున్నా.. కౌన్సిలర్ బోయ కేశమ్మ.



ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఉత్కంఠభరిత పోరు చోటుచేసుకుంది. వైఎస్సార్‌సీపీ మాజీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బి. కేశమ్మ (భర్త బి. చిన్న రంగన్న)పై తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బోయ కేశమ్మ కేవలం మూడు ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన పోరులో చివరకు బోయ కేశమ్మ విజయం సాధించడంతో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా విజయం సాధించిన కౌన్సిలర్ బోయ కేశమ్మ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయాన్ని తన వ్యక్తిగత విజయంగా కాకుండా వార్డు ప్రజల విజయంగా భావిస్తున్నానని, తన గెలుపును వార్డు ప్రజలకే అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మూడు ఓట్ల స్వల్ప మెజారిటీతో సాధించిన ఈ విజయం స్థానికంగా రాజకీయ చర్చనీయాంశంగా మారింది.

పర్యావరణ హిత జీవనశైలిలో నీటిసంరక్షణకి పాటుపడాలి

ఫారెస్ట్ రేంజ్ అధికారి ముర్తుజావలి



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 3 నంది పత్రిక మన జీవన విధానంలో ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, పరిసరాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని సంరక్షించు కోవాలని పారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ముర్తుజా వలి, సబ్ డిఎఫ్ఓ ఎస్ బి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం అహోబిలం సెక్షన్ లో భార్గవ నరసింహ స్వామి దేవాలయం దగ్గర కోనేరు నందు బ్రిక్స్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కోనేరును సిబ్బంది, యాత్రికులతో కలిసి శుభ్రపరిచి, వ్యర్థాలను తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ ను పొదుపుగా వాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలని, తిరిగి ఉపయోగించగలిగే క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్ వాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ అన్వర్ హుస్సేన్, అహోబిలం, సెక్షన్ ఆఫీసర్లు పి.మాబుఖాన్, రామకృష్ణ, శ్రీనివాసులు, జేమ్స్ పాల్, బీట్ ఆఫీసర్లు నాగ ఉసేనయ్య, సురేంద్ర గౌడ్ , నరసింహారెడ్డి, నగేష్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.



ఆదోనిలో చారిత్రక విజయం.

వైసీపీ, టీడీపీలకు షాక్!

2,061 ఓట్ల భారీ మెజారిటీతో ఇండిపెండెంట్ అభ్యర్థి స్వప్న నాయకర్ విజయకేతనం.

ప్రత్యర్థి పార్టీ నాయకులకు ఇది ఒక గుణపాఠం.

ఈ విజయం ప్రజలకే అంకితం.

మా యొక్క కష్టానికి ప్రజలు ఇచ్చిన తీర్పు



ఆదోని నంది పత్రిక ప్రతినిధి: ఆదోని రాజకీయాల్లో సంచలనం నమోదైంది. వైఎస్సార్‌సీపీ, తెలుగుదేశం పార్టీలకు గట్టి షాక్ ఇస్తూ ఇండిపెండెంట్ చైర్మన్ అభ్యర్థి స్వప్న నాయకర్ చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నారు. 2,061 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి ప్రత్యర్థులకు గట్టి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా విజయం సాధించిన స్వప్న నాయకర్ మాట్లాడుతూ.. తనను ఆదరించి, అక్కున చేర్చుకుని, భారీ మెజారిటీతో గెలిపించిన ఆదోని పట్టణ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు తనకు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా భావించి, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎస్సీ ఎస్టీ బాలికలకు న్యాయ విజ్ఞాన సదస్సు



బనగానపల్లె నవంబర్ 3 నందుపత్రిక బనగానపల్లె పట్టణంలోని నరసింహారెడ్డి కాంప్లెక్స్ లో ఎస్సీ ఎస్టీ బాలికలకు మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ.తులసిశ్వరమ్మ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటర్, పాఠశాల విద్య కొనసాగిస్తున్న బాలికలకు న్యాయ విధాన అంశాలపై చట్టాలపై అవగాహన కల్పించారు. నాయమూర్తి ప్రతిమ బాలికలు నేటి సమాజంలో ధైర్యంగా ముందుకు వెళ్లి విద్యను కొనసాగించాలని న్యాయ చట్టాలపై న్యాయస్థానాలపై అవగాహన పెంచుకోవాలని అవగాహన కల్పించారు కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ ముంతాజ్ బేగం న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆదోనిలో స్వతంత్ర అభ్యర్థి స్వప్న నాయకర్ చారిత్రక విజయం!

2,061 ఓట్ల భారీ మెజారిటీతో చైర్‌పర్సన్ పీఠం కైవసం.. 52 వార్డుల్లో విజేతల వివరాలు.

ఆదోని నంది పత్రిక ప్రతినిధి: ఆదోని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీలకు షాక్ ఇస్తూ స్వతంత్ర చైర్‌పర్సన్ అభ్యర్థి స్వప్న నాయకర్ 2,061 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ విజయంతో ఆదోని రాజకీయాల్లో స్వప్న నాయకర్ సరికొత్త చరిత్ర సృష్టించారు. మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 52 వార్డులకు జరిగిన పోటీలో వివిధ పార్టీల అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీ, వైసీపీ అభ్యర్థులతో పాటు బీజేపీ, సీపీఎం, సీపీఐ, స్వతంత్ర అభ్యర్థులు కూడా కౌన్సిలర్లుగా గెలుపొందారు.

వార్డుల వారీగా విజయం సాధించిన కౌన్సిలర్లు

1. పార్వతి టీడీపీ
2. రవికుమార్ టీడీపీ
3. గౌరి వైసీపీ
4. మంగమ్మ టీడీపీ
5. మాధవి టీడీపీ
6. రఘునాథ్ రెడ్డి వైసీపీ
7. ఎం. శాంత బీజేపీ
8. ఉస్మాన్ భాష వైసీపీ
9. జయరాం టీడీపీ
10. సి. సుధా టీడీపీ
11. ఈడిగా రాజేశ్వరి వైసీపీ
12. ఆరిఫ్ టీడీపీ
13. చంద్రశేఖరయ్య స్వామి వైసీపీ
14. ముల్లా గౌస్ వైసీపీ
15. అల్తాఫ్ అహ్మద్ వైసీపీ
16. స్వర్ణలత టీడీపీ
17. ఈరమ్మ టీడీపీ
18. శారద వైసీపీ
19. లక్ష్మన్న సీపీఎం
20. మీనాక్షి టీడీపీ
21. కొమ్ము రామలక్ష్మి టీడీపీ
22. మల్లెల వరలక్ష్మి స్వతంత్ర
23. సువర్ణ టీడీపీ
24. శైలజ టీడీపీ
25. గొల్ల జయలక్ష్మి వైసీపీ
26. మౌనిక టీడీపీ
27. హసీనా బాను వైసీపీ
28. కె. మల్లికార్జున టీడీపీ
29. రామాంజనేయులు టీడీపీ
30. లక్ష్మీదేవి వైసీపీ
31. జె. శివశంకర్ టీడీపీ
32. గోవింద రాజులు వైసీపీ
33. జగదీష్ టీడీపీ
34. రాజ్యలక్ష్మి టీడీపీ
35. టీ. వీరేష్ సీపీఐ
36. మహమ్మద్ గౌస్ టీడీపీ
37. విజయ్ కుమార్ టీడీపీ
38. సరోజమ్మ టీడీపీ
39. బింగి సూర్య మనోహర్ రావు టీడీపీ
40. సింహం నాగేంద్ర బీజేపీ
41. వై.జి. బాలాజీ వైసీపీ
42. సద్దాం వైసీపీ
43. మహాలక్ష్మి టీడీపీ
44. ఫయాజ్ అహ్మద్ వైసీపీ
45. బి. నాగమ్మ టీడీపీ
46. జి. ఉమశ్రీ టీడీపీ
47. భారతి టీడీపీ
48. బి. తిమ్మప్ప టీడీపీ
49. వై. నరసింహులు టీడీపీ
50. ఆర్. గోవిందరావు బీజేపీ
51. కేసమ్మ టీడీపీ
52. ఇందు వైసీపీ

ఆదోని మున్సిపల్ ఎన్నికల ఫలితాలు పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరతీశాయి. ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థి స్వప్న నాయకర్ భారీ మెజారిటీతో చైర్‌పర్సన్‌గా విజయం సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

24 వార్డు లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి 260 మెజార్టీతో బోయ రాజు గెలుపు

ఎమ్మిగనూరు నంది పత్రిక 24 వార్డు లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి 260మెజార్టీతో బోయ రాజు గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను గెలిపించినందుకు 24 వార్డ్ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మా వార్డు అభివృద్ధి కోసం మున్సిపల్ కౌన్సిల్లో మాట్లాడి నిధులు తీసుకురావడానికి గట్టిగా ప్రయత్నం చేస్తానని తెలియజేశారు.

వారాహి అమ్మవారి విగ్రహానికి చెమటలు...!



కడప నవంబర్ 3 (నంది పత్రిక రిపోర్టర్)

బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని గుర్తుచేస్తున్న కొరుపల్లి కాశీ వారాహి అమ్మవారి విశేషంభక్తుల సందోహం! దైవ సంకేతమా? ప్రకృతి వైపరీత్యానికి సూచనా? విగ్రహంలోని సహజమైన మార్పా? లేక భక్తుల విశ్వాసానికి ప్రతిరూపమా? ఏది ఏమైనాఁ ఈ ఘటన ఆధ్యాత్మికంగానే కాకుండా ఆలోచనాత్మకంగానూ ఆసక్తిని రేకెత్తిస్తోంది!ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా, కరప మండలం కొరుపల్లి గ్రామంలో వెలసిన కాశీ వారాహి అమ్మవారి ఆలయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అమ్మవారి విగ్రహంపై చెమట బిందువులు కనిపించడం ఇది రెండోసారని ఆలయ అర్చకులు వెల్లడించడంతో ఈ వార్త చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆసక్తిని కలిగించింది. ఈ విశేషాన్ని తెలుసుకున్న భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయ ధర్మకర్త, జనసేన నాయకుడు చిక్కాల దొరబాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వారాహి అమ్మవారుఁ శక్తి స్వరూపిణి!

సప్తమాతృకల్లో ఒకరైన వారాహి అమ్మవారిని ఆదిపరాశక్తి యొక్క రక్షణశక్తికి ప్రతీకగా భక్తులు ఆరాధిస్తారు. వరాహ ముఖంతో దర్శనమిచ్చే అమ్మవారు దుష్టశక్తుల నుంచి భక్తులను కాపాడే శక్తిమాతగా పురాణ సంప్రదాయాల్లో విశేష స్థానం పొందారు. అమ్మవారి విగ్రహంపై చెమట బిందువులు కనిపించాయనే విషయం భక్తుల్లో ఎన్నో ఆధ్యాత్మిక భావనలను కలిగిస్తోంది. కొందరు దీనిని అమ్మవారి మహిమగా, మరికొందరు ఏదో రాబోయే పరిణామానికి సంకేతంగా భావిస్తున్నారు. 'నమ్మకం కొండంత బలం' అన్నట్లుగా భక్తులు తమ విశ్వాసంతో అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అయితే భక్తి విశ్వాసాలను గౌరవిస్తూనే వాస్తవాలను పరిశీలించడం కూడా అవసరం.

ప్రకృతి వైపరీత్యానికి సంకేతమా? మనిషి ప్రకృతిలోని ప్రతి అసాధారణ పరిణామాన్ని ఆసక్తిగా గమనిస్తాడు. ప్రకృతిలో సంభవించే చిన్న మార్పు కూడా కొన్నిసార్లు పెద్ద చర్చకు దారితీస్తుంది. విగ్రహంపై చెమట బిందువులు కనిపించడాన్ని కొందరు ప్రకృతి వైపరీత్యాలకు ముందస్తు సంకేతంగా భావించే అవకాశం ఉంది.కానీ ఈ ఘటన ఆధారంగా భూకంపాలు, తుపానులు, వరదలు లేదా ఇతర ప్రకృతి విపత్తులు సంభవిస్తాయని చెప్పడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. విగ్రహం తయారైన పదార్థం, ఆలయంలోని ఉష్ణోగ్రత, గాలిలో తేమ, గాలి ప్రసరణ, అభిషేకాల సమయంలో ఉపయోగించిన నీరు వంటి అంశాల వల్ల కూడా విగ్రహ ఉపరితలంపై తేమ ఏర్పడే అవకాశం ఉంటుంది. దీనిపై నిపుణులు పరిశీలించి వాస్తవ కారణాలను వెల్లడిస్తే మరింత స్పష్టత వస్తుంది.

'కనిపించేదంతా నిజం కాదుఁ వినిపించేదంతా వాస్తవం కాదు!' అన్న పెద్దల మాటను గుర్తుంచుకోవాలి. భక్తిని భయంగా మార్చకూడదు. ఆధారాలు లేని ప్రచారంతో ప్రజల్లో ఆందోళన కలిగించకూడదు.

బ్రహ్మంగారి కాలజ్ఞానండ గుర్తుకొస్తున్న ప్రవచనాలు!

కాలజ్ఞాన కర్తగా ప్రసిద్ధి చెందిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ప్రవచనాలు తెలుగు ప్రజల ఆధ్యాత్మిక జీవితంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి. ప్రకృతి మార్పులు, సామాజిక పరిణామాలు, మానవ ప్రవర్తన, ధర్మాధర్మాల గురించి ఆయన పేరుతో అనేక కాలజ్ఞాన వచనాలు ప్రచారంలో ఉన్నాయి. అమ్మవారి విగ్రహానికి చెమటలు పట్టాయనే వార్తతో కొందరికి బ్రహ్మంగారి కాలజ్ఞానం గుర్తుకు రావడం సహజం. అయితే ఈ ప్రత్యేక ఘటనను ఆయన కాలజ్ఞానంలోని నిర్దిష్ట ప్రవచనంతో ముడిపెట్టడానికి ప్రామాణిక ఆధారాలు అవసరం. అయితే ఆయన తాత్విక బోధనల సారాన్ని మనం గుర్తుచేసుకోవాలి. మానవుడు ప్రకృతిని గౌరవించాలి, ధర్మాన్ని ఆచరించాలి, ఇతరులకు హాని చేయకుండా జీవించాలి. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే దాని పరిణామాలను సమాజం ఎదుర్కోవాల్సి వస్తుంది.'అతి సర్వత్ర వర్జయేత్' అన్నట్లుగా ప్రకృతి వనరులను అతిగా వినియోగించడం, అడవులను నాశనం చేయడం, నీటి వనరులను కలుషితం చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి.

భక్తి అంటే భయం కాదుఁ బాధ్యత! దేవాలయంలో జరిగే ప్రతి విశేషాన్ని భక్తులు దైవానుభూతిగా భావించడం మన సంప్రదాయంలో భాగం. కానీ భక్తి పేరుతో మూఢనమ్మకాలకు, భయాందోళనలకు తావివ్వకూడదు.'చెట్టు ఉన్నప్పుడే నీడ విలువ తెలుస్తుంది' అన్న సామెత ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తుంది.'ధర్మో రక్షతి రక్షితఃఁ అంటే ధర్మాన్ని కాపాడినవారిని ధర్మమే కాపాడుతుంది. మనం ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది. చెరువులు, నదులు, అడవులు, పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా ఒక విధమైన దైవసేవే.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, పేదలకు సహాయం చేయడం, స్త్రీలను గౌరవించడం, అవినీతికి దూరంగా ఉండడం వంటి సత్కార్యాలే నిజమైన భక్తికి నిదర్శనాలు.

మనకు కావాల్సింది భయం కాదుఁ వివేకం!

కొరుపల్లి కాశీ వారాహి అమ్మవారి విగ్రహంపై చెమట బిందువులు కనిపించడం భక్తులకు ఆశ్చర్యాన్ని కలిగించిన విషయం. దీని వెనుక దైవిక భావన ఉందని కొందరు విశ్వసిస్తుండగా, మరికొందరు సహజమైన శాస్త్రీయ కారణాలను అన్వేషిస్తున్నారు.ఈ రెండు కోణాలనూ గౌరవించాలి. ఆలయ సంప్రదాయాలను పాటిస్తూ, అవసరమైతే నిపుణులతో విగ్రహాన్ని పరిశీలింపజేయాలి. భక్తుల విశ్వాసాలకు భంగం కలగకుండా వాస్తవాలను తెలుసుకోవాలి.

'ఆవేశం అనర్థానికి మూలం ఆలోచన అభివృద్ధికి మార్గం!'

ఏ అసాధారణ ఘటన జరిగినా వెంటనే అపశకునమని భావించడం సరికాదు. అలాగే భక్తుల విశ్వాసాలను హేళన చేయడమూ తగదు. విశ్వాసం, విజ్ఞానం రెండూ సమాజానికి అవసరమే.

చివరగా ఒక్క మాట

అమ్మవారి విగ్రహానికి చెమటలు పట్టాయా? అది దైవ మహిమా? ప్రకృతి వైచిత్ర్యమా? శాస్త్రీయ కారణమా? అన్న ప్రశ్నలకు సమాధానం పరిశీలన ద్వారా లభించాలి.కానీ ఈ ఘటన మనకు ఒక మంచి సందేశాన్ని ఇవ్వాలి. ప్రకృతిని ప్రేమిద్దాండ పర్యావరణాన్ని కాపాడుకుందాండ ధర్మాన్ని ఆచరిద్దాండ మానవత్వాన్ని నిలబెట్టుకుందాం. దైవాన్ని నమ్మడం మన విశ్వాసండ ప్రకృతిని కాపాడడం మన బాధ్యతడ నిజాన్ని తెలుసుకోవడం మన వివేకం!

కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరిద్దాం

ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 3, నంది పత్రిక

కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి పనులను స్థానిక సంస్థల ఎన్నికలలో వివరిద్దామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ మండలానికి చెందిన టీడీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ అలాగే సర్పంచ్ ఎన్నికల పట్ల నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అలాగే కార్యకర్తలు అందరూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగేలా చూడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం



కడప నవంబర్ 3 (నంది పత్రిక రిపోర్టర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు నవంబర్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు లో భాగంగా మంగళవారం పులివెందుల మోటారు వాహనాల తనిఖీ అధికారి కార్యాలయంలో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందికి, వాహనదారులకు మరియు ప్రజలకు మిషన్ లైఫ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు.నీరు జీవకోటికి అత్యంత అవసరమైన సహజ వనరని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. నీటి వృథాను అరికట్టడం, నీటి కుళాయిల లీకేజీలను నివారించడం, తాగునీటిని సక్రమంగా వినియోగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విద్యుత్ పొదుపు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పరిసరాల పరిశుభ్రత మరియు సహజ వనరుల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల తనిఖీ అధికారి, కార్యాలయ సిబ్బంది, వాహనదారులు మరియు ఇతరులు పాల్గొన్నారు. "నీటిని ఆదా చేద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం."

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలనేపథ్యంలో.. స్థానిక సెలవులు..!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

నవంబర్ 5న పోలింగ్.. 6న అవసరమైతే రీ-పోలింగ్.. 7న ఓట్ల లెక్కింపు



కడప బ్యూరో చీఫ్, నవంబర్ 3 నంది పత్రిక: వైఎస్ఆర్ కడప జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో నవంబర్ 4, 5 తేదీల్లో స్థానిక సెలవులు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సవరించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 5న పోలింగ్, అవసరమైతే నవంబర్ 6న రీ-పోలింగ్, నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు నవంబర్ 5న స్థానిక సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ నిర్వహణకు వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలు, ఇతర భవనాలకు నవంబర్ 4, 5 తేదీల్లో సెలవులు వర్తిస్తాయన్నారు. అదేవిధంగా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలకు నవంబర్ 5న సెలవు వర్తిస్తుందని తెలిపారు. ఎన్నికల పోలింగ్ కోసం నోటిఫై చేసిన ప్రాంతాల్లో నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం-1881 ప్రకారం కూడా స్థానిక సెలవు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఆ మేరకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, అన్ని శాఖల అధికారులు, రాజంపేట సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, విద్యాశాఖ, కార్మిక శాఖ సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

22 వ వార్డు అభ్యర్థి నంబూరి సురేష్ బాబు 723 మెజార్టీ తో గెలుపు



ఎమ్మిగనూరు నంది పత్రిక 22 వ వార్డు అభ్యర్థి నంబూరి సురేష్ బాబు 723 మెజార్టీ తో గెలపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి , శేఖర్ అన్న గారికి మరియు మా వార్డు ప్రజలందరికి రుణపడి ఉంటానని, అదేవిధంగా 22 వ వార్డు అభ్యర్థిగా నన్ను 723 అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు 22వ వార్డును మా ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తాను అని తెలియజేశారు.

నరసాపురం మున్సిపల్ ఎన్నికల్లో జనసేన ఘన విజయం

17,069 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించిన జనసేన అభ్యర్థి కొత్తపల్లి శైలజ



నరసాపురం బ్యూరో చీఫ్ నవంబర్ 3 నంది పత్రిక నరసాపురం మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి కొత్తపల్లి శైలజ ఘన విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 33,348 ఓట్లు పోలవగా, జనసేన అభ్యర్థి కొత్తపల్లి శైలజకు 24,580 ఓట్లు లభించాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావలి రామసీతకు 7,511 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 262 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా నోటాకు 246 ఓట్లు పోలవగా, చెల్లని ఓట్లు 765 నమోదయ్యాయి. జనసేన అభ్యర్థి కొత్తపల్లి శైలజ తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావలి రామసీతపై 17,069 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.

ఎమ్మిగనూరు మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ విజయ ఢంకా మోగింది



ఎమ్మిగనూరు (నంది పత్రిక) ఎమ్మిగనూరు మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 44 వార్డు కూటమి అభ్యర్థులు టిడిపి 38, బిజెపి1, జనసేన1 కైసవం చేసుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి మాచాని సునీత 24 వేల మెజార్టీతో అఖండ విజయం సాధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాచాని సునీత స్థానిక ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి గారిని సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ గా గెలుపొందిన తమ భర్త మాచాని మహేష్ మరియు తమ కుమారులు పాల్గొన్నారు.

20 వార్డు లో డి.బి నాగరాజు గెలుపు



ఎమ్మిగనూరు నంది పత్రిక 20 వార్డు టీడీపీ అభ్యర్థి డి బీ నాగరాజు వైఎస్ఆర్సిపి అభ్యర్థి మాదాగుండు రాఘవేంద్ర ప్రసాద్ పై 700 మెజార్టీతో ఘనవిజయం సాధించాడు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో 20వ వార్డు అభ్యర్థిగా నాకు అవకాశం ఇచ్చిన మా ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి గారికి మరియు మా వార్డు ప్రజలందరికి రుణపడి ఉంటానని, అదేవిధంగా నన్ను గెలిపించినందుకు 20 వార్డు అభివృద్ధికి కృషి చేస్తారని తెలియజేశారు.

42 వార్డు లో ఈడీగా లక్ష్మమ్మ 760 మెజార్టీ తో గెలుపు

ఎమ్మిగనూరు నంది పత్రిక 42 వార్డు లో ఈడిగా రంగస్వామి గౌడ్ భార్య ఈడీగా లక్ష్మమ్మ 760 మెజార్టీ తో గెలపొందారు. ఈ సందర్భంగా రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ నా రాజకీయ గురువు మా ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి గారికి మరియు మా వార్డు ప్రజలందరికి రుణపడి ఉంటానని, అదేవిధంగా నా భార్య ఈడిగ లక్ష్మమ్మను 760 అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు 42 వ వార్డు ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తాను అని తెలియజేశారు.



డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతలో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (గూఖ), లర్నెట్ స్కిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో +జుజు (+తీుఒబుూవ జుఎజూశ్రీశీుూఎఅశ్రీఓఎ జుఅమ్ముఅఎఎవఎపత్ ఒతీుఅఅఅఅస్త్ర) ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమానికి డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువత అర్హులని పేర్కొన్నారు. శిక్షణ వ్యవధి 30 రోజులు ఉంటుందని తెలిపారుశిక్షణ

సామాజిక మాధ్యమాల్లో మనీ రిక్వెస్టులకు.. స్పందించవద్దు..

ప్రజలను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 3 నంది పత్రిక : సామాజిక మాధ్యమాల్లో జిల్లా కలెక్టర్ వారి పేరుతో.. పేక్ అకౌంట్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నట్లు.. తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి తప్పుడు మెసేజీలకు ఎవరూ స్పందించవద్దని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటన ద్వారా ప్రజలను హెచ్చరించారు. తాజాగా.. తన పేరుతో వాట్సాప్ బిజినెస్ అకౌంట్ ద్వారా.. డబ్బులు అడుగుతున్నట్లు కూడా తమ దృష్టికి వచ్చిందని.. ఇలాంటి ఫేక్ అకౌంట్ల రిక్వెస్టులకు ఎవరూ కూడా స్పందించ వద్దని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మెసేజీలు ఎవరికైనా వస్తే.. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలియజేయాలని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై జిల్లా సైబర్ పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచిందని.. నేరాలకు పాల్పడే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.











మురసు తుఫాను ప్రభావంతో భారీ వర్షాల వలన నీటమునిగిన ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన.

జలమయమైన రహదారులు, డ్రైనేజీలు, పంట పొలాల పరిశీలన.

తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు

తుఫాను బాధితులకు స్వయంగా బియ్యం పంపిణీ.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

నర్సాపురం , బ్యూరో చీఫ్ నవంబర్ 3 నంది పత్రిక,

మురసు తుఫాను ప్రభావంతో జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీటమునిగిన పలు ప్రాంతాలు, డ్రైనేజీలు, వ్యవసాయ పంట పొలాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు.మంగళవారం నరసాపురం, పాలకొల్లు మండలం, వీరవాసరం మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించివర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని, తక్షణ ఉపశమన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నరసాపురంలో భారీ వర్షాలకు నీట మునిగిన రహదారులు, డ్రైన్ లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తక్షణ నివారణ చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత అధికారులకు తెలిపారు.

పాలకొల్లులో జలమయమైన రహదారులు,

డ్రైనేజీల పరిశీలన.

పాలకొల్లు మండలంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, రామాలయం వీధిలో భారీ వర్షాలకు నీటమునిగిన రహదారులు, డ్రైనేజీలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం లక్ష్మీనగర్‌లో పూర్తిగా నీటమునిగిన రహదారులు, డ్రైనేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజీలు, కాలువల్లో నిలిచిపోయిన వర్షపు నీరు ఎటువంటి ఆటంకం లేకుండా సాఫీగా ప్రవహించేలా వెంటనే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నీటి నిల్వల కారణంగా ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోకుండా, రహదారులపై నిలిచిన నీటిని తొలగించేందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

తుఫాను బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ పరిశీలన

పర్యటనలో భాగంగా పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలోని నిత్యావసర సరుకుల పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. తుఫాను ప్రభావిత కుటుంబాలకు అందించాల్సిన బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల సరఫరా, పంపిణీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అందించాల్సిన సహాయాన్ని సక్రమంగా, ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని సంబంధిత సిబ్బందికి తెలిపారు. అనంతరం తుఫాను బాధితులకు జిల్లా కలెక్టర్ స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

మత్స్యపురిలో నీటమునిగిన పంట పొలాల పరిశీలన,రైతులతో ముఖాముఖి

వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో భారీ వర్షాల కారణంగా నీటమునిగిన వ్యవసాయ పంట పొలాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. వర్షపు నీటిలో మునిగిన పంటలను, పొలాల్లో నెలకొన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులను పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతిన్నదని, పెట్టుబడులు కూడా నష్టపోయామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని, పంట నష్టానికి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని, పంట నష్టానికి సంబంధించిన వివరాలను పరిశీలించారు. తుఫాను, భారీ వర్షాల నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు, పంట నష్టాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని సకాలంలో అందించడంతో పాటు, ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో నరసాపురం ఎమ్మార్వో నాగార్జున, పాలకొల్లు తహసీల్దార్ దుర్గా కిషోర్, వీరవాసరం తహసీల్దార్ బి. కనకదుర్గ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.













ఓట్ల లెక్కింపు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు తీరు పరిశీలన.

ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహణ.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



నరసాపురం బ్యూరో చీఫ్, నవంబర్,3 నంది పత్రిక నరసాపురం పురపాలక సంఘం, ఆకివీడు నగర పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నిర్వహిస్తున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంగళవారం నరసాపురం పురపాలక సంఘం పరిధిలోని వై.ఎన్. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, అక్కడ చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలోని వివిధ టేబుళ్ల వద్ద జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఓట్ల లెక్కింపు నిర్వహణ తీరును, కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నరసాపురం పురపాలక సంఘం, ఆకివీడు నగర పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓట్ల లెక్కింపును సజావుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇప్పటికే విజయం సాధించిన అభ్యర్థులకు సంబంధించి ఎన్నికల అధికారి ద్వారా పార్ట్-2 ఫారాలను అందజేసినట్లు తెలిపారు.ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు కీలక ఘట్టమని, ఈ ప్రక్రియను నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో కె. దాసిరాజు తదితరులు పాల్గొన్నారు.





ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ..

త్వరలోనే ఫలితాల వెల్లడి.

-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



నరసాపురం బ్యూరో చీఫ్, నవంబర్,3 నంది పత్రిక . జిల్లాలోని నరసాపురం మున్సిపాలిటీ, ఆకివీడు నగర పంచాయతీ ల్లో నిర్వహించిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వై.ఎన్ కళాశాల లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీన పోలింగ్ జరిగిన మున్సిపాలిటీ, నగర పంచాయతీ ల్లోనూ నిర్దిత సమయానికి కౌంటింగ్ ప్రారంభమైందని తెలిపారు. ఈ రోజు కౌంటింగ్ ప్రక్రియ చాలా వేగంగా, ప్రశాంత వాతావరణంలో సాగుతోందన్నారు. ఇప్పటివరకు దాదాపు 60 నుండి 70 శాతం కౌంటింగ్ పూర్తయిందని, సాయంత్రానికి మొత్తం ప్రక్రియ పూర్తయి పూర్తి స్థాయి ఫలితాలను వెల్లడించటం జరుగుతుందన్నారు. వర్షం పడుతున్నప్పటికీ ఎక్కడా ఆలస్యం లేకుండ ఎలక్షన్ అధికారి, పోలీసు సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో కౌంటింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

రాబోయే ఎన్నికలకు సర్వసిద్ధం. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ (5వ తేదీన) కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పోలింగ్, పోలీస్ సిబ్బందిని ఇప్పటికే నియామకం, శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయన్నారు. రేపటి నుంచి ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రారంభమవుతుందన్నారు. 5వ తేదీన పోలింగ్, 7వ తేదీన కౌంటింగ్ కోసం అధికారులందరూ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ, నరసాపురం ఆర్డిఓ కే. దాసిరాజు పాల్గొన్నారు

అధికారులు అప్రమత్తంగా ఉండండి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



నర్సాపురం బ్యూరో చీఫ్ నవంబర్3 నంది పత్రిక నరసాపురం లో వై ఎన్ కళాశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూజిల్లాలో నిన్నటినుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మంగళవారం ఉదయం నాటికి ఇంచుమించు 1600 మి.మీ వర్షపాతం నమోదైందన్నారు. ప్రతి మండలంలోనూ సగటున 14 నుండి 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.నర్సాపురం, పాలకొల్లు, కాళ్ల, పెనుగొండ తదితర ప్రాంతాలలోభారీ వర్షాలు కురిశాయన్నారు. జిల్లాలో వర్ష భావ పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం అంతా పూర్తిగా అప్రమత్తంగా ఉండి, తగిన సహాయక చర్యలు చేపడుతుందన్నారు

ఈనెల 4వ తేదీ బుధవారం సెలవు

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరంబ్యూరోచీఫ్ నవంబర్3 నంది పత్రిక జిల్లాలో తుపాను కారణంగా వర్షాలు కురుస్తున్న దృష్ట్యా మరియు జిల్లాలో జెడ్పీ.టి.సీ, ఎం.పి.టి.సి ఎన్నిక లుజరుగు తున్నందు న జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల లు, ప్రైవేట్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల కు ఈనెల4వ తేదీ బుధవారంశలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నేడు ప్రకటనలో తెలిపారు.జిల్లాలోజెడ్పీ. టి.సి, ఎం.పి.టి.సీ ఎన్నికలు జరుగుచున్నశీదున 5వ తేదీ గురువారంప్రభుత్వం పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తుపాను ప్రభావం మరియు విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయంతీసుకో వడం జరిగింద న్నారు. అందరూ గమనించి, సంబంధిత విద్యార్థులు మరియు తల్లి దండ్రులకు సమాచారం అందించాలన్నారు.

రూ.2.14 కోట్లతో చిట్యాల మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలో సుమారు రూ.2.14 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా చైన్పాక, అందుకు తండా, గిద్దెముత్తారం, కాల్వపల్లి గ్రామాల్లో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి, బావుసింగ్ పల్లి, పాశిగడ్డ తండా గ్రామాల్లో మహిళా సమైక్య భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రామచంద్రాపురం గ్రామంలో అంగన్వాడీ భవనం, మహిళా సమైక్య భవనం, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు, చిన్నారులకు మెరుగైన అంగన్వాడీ వసతులు, గ్రామ పాలనకు అవసరమైన గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడంలో నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విపత్తు నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి





అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు యంత్రాలు, పరికరాలు సిద్ధంగా ఉంచాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విజయవాడ నవంబర్ 3 నంది పత్రిక ఎన్టీఆర్ జిల్లాలో విపత్తు నిర్వహణ చర్యలను పటిష్టంగా అమలు చేయడంతో పాటు, అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు రక్షణ, సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. విపత్తు నిర్వహణ ఎస్ఓపీ నిబంధనల మేరకు ఏ.కొండూరు మండలంలో చేపట్టిన ముందస్తు రక్షణ, సహాయక చర్యల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా కంభంపాడులోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విపత్తు నిర్వహణ పరికరాలు, అత్యవసర సహాయక సామగ్రిని అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలను ఆలస్యం లేకుండా చేపట్టేందుకు ప్రొక్లెయిన్లు, ట్రాక్టర్లు, తాళ్లు (రోప్‌లు), పవర్ సా మెషిన్లు తదితర పరికరాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను కూడా ముందుగానే సిద్ధంగా ఉంచారు. మండలంలోని ఏ ప్రాంతంలోనైనా అత్యవసర పరిస్థితి లేదా విపత్తు ఏర్పడినప్పుడు ఒకే కేంద్రం నుంచి అవసరమైన యంత్రాలు, పరికరాలు, సామగ్రిని తక్షణమే తరలించి సహాయక, పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టేలా సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంలో ఏ.కొండూరు తహసిల్దార్ వై.నాగమణి, సంబంధిత విద్యుత్ శాఖ ఏఈతో పాటు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది వున్నారు.

రహదారిపై కూలిన భారీ వృక్షం కలెక్టర్ చొరవతో తక్షణమే తొలగింపు

మరోవైపు, తిరువూరు మున్సిపాలిటీ కౌంటింగ్ కేంద్రంలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించి తిరిగి వస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మార్గమధ్యంలో ప్రజలకు ఎదురైన అత్యవసర సమస్యపై తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలోని సత్యనారాయణపురం సమీపంలో, సి.ఎ. కన్వెన్షన్ ఎదురుగా జాతీయ రహదారిపై భారీ వృక్షం ఒక్కసారిగా కూలిపోయి రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అదే సమయంలో అటుగా ప్రయాణిస్తున్న జిల్లా కలెక్టర్ పరిస్థితిని గమనించి వెంటనే సంబంధిత అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. చెట్టును తొలగించి రహదారిపై రాకపోకలను పునరుద్ధరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ స్వయంగా ఘటనా స్థలంలో ఉండి చెట్టు తొలగింపు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. సిబ్బంది సమన్వయంతో రహదారికి అడ్డంగా పడిన భారీ వృక్షం కొమ్మలను తొలగించి, వాహనాల రాకపోకలకు మార్గాన్ని సుగమం చేశారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం తొలగి రహదారిపై వాహనాల రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ ప్రజల భద్రతకు, రవాణా సౌకర్యాల పునరుద్ధరణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రహదారిపై కూలిన భారీ వృక్షాన్ని వెంటనే తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించడంలో జిల్లా కలెక్టర్ చూపిన చొరవ, సమయస్ఫూర్తిపై వాహనదారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



రంగారెడ్డి జిల్లాలో భారీ నకిలీ నోట్ల కరెన్సీ పట్టివేత



అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద తనిఖీల్లో దొరికిన ఆధారాలతో దర్యాప్తు జరిపి హయత్ నగర్ పరిధిలోని కుంట్లూరులో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ ను గుర్తించారు. ఈ ఇంటిపై దాడి చేయగా పంపిణీకి సిద్ధం చేసిన రూ.6.7 కోట్ల నకిలీ కరెన్సీ నోట్లను సీజ్ చేశారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి వెల్లడించారు. నిందితుల నుంచి మొత్తం రూ.6.78 కోట్ల విలువైన నకిలీ రూ.500 నోట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇవాళ మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. నవంబర్ ఒకటి రాత్రి అబ్దుల్లాపూర్మెట్ లో పోలీస్ స్టేషన్ సమీపంలోని బాలాజీ దాబా వద్ద వాహన తనిఖీలు చేశారు. విజయవాడకు నకిలీ నోట్లు తరలిస్తున్నారన్న సమాచారంతో మారుతి డిజైర్ కారును అడ్డగించి తనిఖీలు చేయగా, వారి వద్ద 1600 నకిలీ రూ.500 నోట్లను గుర్తించారు. అంతే కాకుండా నకిలీ పోలీస్ ఐడీ కార్డులు, డమ్మీ పిస్టల్, రెండు వాకీటాకీలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా కుంట్లూరులో అద్దె ఇంట్లో నకిలీ కరెన్సీ తయారీ కేంద్రం నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. దీంతో అక్కడ కూడా తనిఖీలు నిర్వహించి రూ.6.70 కోట్ల నకిలీ నోట్లను పోలీసులు సీజ్ చేశారు.

నోట్లు ఎలా ముద్రించారంటే? ఒరిజినల్ రూ.500 నోట్లను స్కాన్ చేసి ఫోట్షాప్ ద్వారా ఎడిట్ చేసి కలర్ ప్రింటర్లతో నకిలీ నోట్లు ముద్రించినట్లు విచారణలో తేలింది. యూట్యూబ్, సోషల్ మీడియా వీడియోల ద్వారా నకిలీ నోట్ల తయారీ విధానాన్ని నేర్చుకున్నట్లు వెల్లడైంది. అంతేకాకుండా నోట్ల తయారీకి కలర్ ప్రింటర్లు, లేజర్ ప్రింటర్లు, ల్యాప్టాప్, స్కానర్, లామినేషన్, కరెన్సీ కటింగ్ మిషీన్ వినియోగించినట్లు పోలీసులు గుర్తించారు. వీరు నకిలీ నోట్ల ముద్రనే కాకుండా, కొనుగోలుదారులను లక్ష్యంగా చేసుకుని పోలీసులమంటూ బెదిరింపులు, వసూళ్లకు పాల్పడినట్లు కూడా దర్యాప్తులో తేలింది.

ఇతర దేశాల్లో 'సర్' ఇలా..!

పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్న మిగతా దేశాల్లో ఓటర్ల జాబితాలు ఎలా తయారవుతాయి? భారత్ తరహా 'సర్' పద్ధతిని ఆయా దేశాల్లో అమలు చేస్తారా? దేశంలో ఓటర్ల జాబితా నవీకరణ వివాదాస్పదమైన నేపథ్యంలో ఇవి పరిశీలించాల్సిన అంశాలయ్యాయి. సాధారణంగా ఓటర్ల జాబితాల సవరణలో పేర్ల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులు, వివరాలు సరిదిద్దడం వంటివి జరుగుతూనే ఉంటాయి. అయితే భారత్‌లో ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో ఓటర్ల అర్హతలను విస్తృతంగా పరిశీలించి జాబితాలను సమగ్రంగా సవరించడంపై దృష్టి పెట్టారు. అమెరికా విధానం ఈ విషయంలో ప్రత్యేకంగా గమనించదగినది. అక్కడ దేశవ్యాప్తంగా ఒకే కేంద్ర సంస్థ రూపొందించే ఏకీకృత ఓటర్ల జాబితా లేదు. ఓటర్ల నమోదు, జాబితాల నిర్వహణ ప్రధానంగా రాష్ట్రాలు, స్థానిక ఎన్నికల అధికారుల పరిధిలో ఉంటాయి. నార్త్ డకోటా మినహా మిగతా రాష్ట్రాల్లో ఓటు వేయడానికి సాధారణంగా ముందస్తు నమోదు అవసరం. రాష్ట్రాన్ని బట్టి ఆన్‌లైన్, తపాలా లేదా ప్రభుత్వ కార్యాలయాల ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. మరణాలు, చిరునామాల మార్పులు, అర్హతకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి జాబితాలను నవీకరిస్తారు. ఒక వ్యక్తి ఓటు వేయలేదనే కారణంతోనే అతని పేరును తొలగించడానికి సమాఖ్య చట్టం అనుమతించదు. జాబితాల శుద్ధి ప్రక్రియలకూ చట్టపరమైన పరిమితులు ఉంటాయి. అమెరికాలోనూ ఓటర్ల వివరాల పరిశీలన జరుగుతుంది. కానీ అది భారత్‌లోని ఎస్ఐఆర్ తరహాలో కేంద్రీకృత ప్రక్రియ కాదు. రాష్ట్రాలవారీగా నిరంతర నవీకరణ ఉంటుంది. జర్మనీలో నివాస నమోదు వ్యవస్థ ఎన్నికల ప్రక్రియకు కీలకం. పౌరులు నివాస చిరునామాను సంబంధిత స్థానిక సంస్థల్లో నమోదు చేసుకున్నప్పుడు, ఆ సమాచారం ఆధారంగా అర్హులైన ఓటర్ల జాబితాలను రూపొందిస్తారు. అందువల్ల ప్రతి ఎన్నికకు ముందు ప్రతి ఒక్కరూ మళ్లీ మొదటి నుంచి నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉండదు. నివాస మార్పులు, ఇతర పరిపాలనా వివరాలు నవీకరించడం ద్వారా జాబితాల కచ్చితత్వాన్ని కాపాడే ప్రయత్నం జరుగుతుంది. అయితే అర్హతలు, ఎన్నికల రకాన్ని బట్టి నిబంధనలు మారవచ్చు. ఆస్ట్రేలియాలో ఎన్నికల సంఘం ప్రభుత్వ విభాగాల నుంచి లభించే సమాచారాన్ని ఉపయోగించి ఓటర్ల వివరాలను నవీకరిస్తుంది. అర్హులైన పౌరులు జాబితాలో నమోదు అయ్యేలా చూడటానికి ప్రత్యక్ష నమోదు, సమాచార సరిపోలిక వంటి విధానాలకు ప్రాధాన్యం ఇస్తారు. కెనడాలోనూ జాతీయ ఓటర్ల రిజిస్టర్ నిర్వహిస్తారు. పన్నుల శాఖ సహా వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి లభించే సమాచారంతో వివరాలను సరిచూస్తారు. చిరునామా మారినవారి వివరాలను నవీకరించడం ద్వారా ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు ప్రయత్నిస్తారు. ఈ దేశాల్లో జాబితాల కచ్చితత్వంతో పాటు, అర్హులైనవారు నమోదు ప్రక్రియలో వెనుకబడిపోకుండా చూడటానికి ప్రాధాన్యం ఉంటుంది. బ్రిటన్‌లో వ్యక్తిగత ఓటరు నమోదు విధానం అమల్లో ఉంది. స్థానిక ఎన్నికల నమోదు అధికారులు జాబితాలను నిర్వహిస్తూ, వార్షిక తనిఖీలు, ప్రభుత్వ రికార్డుల ఆధారంగా వివరాల సవరణ చేపడతారు. ఫ్రాన్స్, స్వీడన్ వంటి దేశాల్లోనూ జనాభా, నివాస నమోదు వ్యవస్థలు ఎన్నికల నిర్వహణకు ఉపయోగపడతాయి. పౌరసత్వం, నివాస అర్హత, ఎన్నికల స్వభావం, స్థానిక చట్టాల ఆధారంగా నమోదు ప్రక్రియలు మారుతుంటాయి.ఈ పద్ధతులు భారత్‌కు ముఖ్యమైన పాఠాలను అందిస్తున్నాయి. ఓటర్ల జాబితాల సమగ్ర సవరణను ఒక ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టాల్సిన పరిస్థితులు రావచ్చు. కానీ దానికి ముందు నిరంతర నవీకరణ వ్యవస్థను బలోపేతం చేయడం మరింత ప్రయోజనకరం. జనన, మరణాల నమోదు, చిరునామా మార్పులు, ప్రభుత్వ రికార్డుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచాలి. ఆధార్ వంటి గుర్తింపు పత్రాలను ఉపయోగించినా, వాటి ఆధారంగా మాత్రమే ఓటు హక్కును నిర్ణయించకుండా ఎన్నికల చట్టాలు నిర్దేశించిన అర్హతలనే ప్రాతిపదికగా తీసుకోవాలి. పేరు తొలగించే ముందు సంబంధిత వ్యక్తికి సమాచారం అందించడం, అభ్యంతరాలు తెలిపేందుకు తగిన సమయం ఇవ్వడం, నిర్ణయానికి కారణాలను వెల్లడించడం అవసరం. రాజకీయ పార్టీలకు, పౌర సమాజానికి పారదర్శక పరిశీలనలో భాగస్వామ్యం కల్పించాలి. ఓటర్ల జాబితాల సవరణ అనేది పౌరుల ప్రజాస్వామిక హక్కుతో ముడిపడిన బాధ్యత. జాబితాల్లో అనర్హుల పేర్లు ఉండకూడదు, అంతకంటే ముఖ్యంగా అర్హులైన ఒక్క పౌరుడి పేరు కూడా అన్యాయంగా తొలగిపోకూడదు. అంతర్జాతీయ విధానాల్లో ఏ పద్ధతిని అనుసరించినా పారదర్శకత, ప్రజలకు అందుబాటు, అప్పీలు చేసుకునే అవకాశం, అర్హులైన ప్రతి ఓటరుకు హక్కు రక్షణ అనేవే ప్రాధాన్య సూత్రాలుగా ఉండాలి. ఓటర్ల జాబితా శుద్ధి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి తప్ప, ఓటు హక్కుపై అనుమానాలు పెంచకూడదు.

టాటా గ్రూప్ భవిష్యత్తు ఏమిటి?



దిగ్గజ వ్యాపార సంస్థల అంతర్గత వ్యవహారాలు కేవలం వాటికే పరిమితం కాకుండా సామాన్యుడి ఆశయాలు, ముఖ్యంగా యువ విద్యావంతుల భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపుతాయి. టాటా గ్రూప్‌లో యాజమాన్య ఆధిపత్య పోరు ముమ్మరం తెలుగునాట ఒక మారుమూల గ్రామానికి చెందిన ఒక యువ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆశయ స్వప్నమైన ఉద్యోగం మొదలు, భోగాపురం నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసుల వరకూ ప్రభావితం చేయగలిగే వ్యవహారం. అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన కార్పొరేట్ సంస్థలలో టాటా గ్రూప్ ప్రథమ గణ్యమైనది. 100కు పైగా దేశాలలో వివిధ వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్న ఈ సంస్థ సర్వత్రా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును దక్కించుకున్నది. టాటాలో పనిచేసిన అనుభవంతో అంతర్జాతీయ దిగ్గజ సంస్థల్లో కొలువులు పొంది రాణిస్తున్న భారతీయులు పలువురు ఉన్నారు. కర్నూలు జిల్లాకు చెందిన వి.బి.కె మూర్తి అనే ఇంజినీర్ అటువంటివారిలో ఒకరు. జంషెడ్‌పూర్‌లోని టాటా ఉక్కు కర్మాగారంలో నాలుగు దశాబ్దాల క్రితం పనిచేసిన అనుభవంతో నేడు ఆయన ఖతర్‌లోని ఒక అగ్రశ్రేణి అమెరికన్ ఇంజినీరింగ్ సంస్థలో ఉన్నత స్థానంలో ఉన్నారు. మధ్యప్రాచ్య దేశాలలో ఆ సంస్థకు సంబంధించిన కార్యకలాపాలను ఆయన పర్యవేక్షిస్తున్నారు. టాటా గ్రూప్‌లో భాగమైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ప్రతిభావంతులైన వేలాది తెలుగు యువతీయువకులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. క్యాంపస్ ఇంటర్వ్యూలలో టీసీఎస్ పిలుపు కొరకు ఎదురుచూసే యువతకు తెలుగునాట కొదవలేదు. అమెరికా, అరబ్, ఐరోపా దేశాలలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు పెద్ద సంఖ్యలో రాణిస్తున్నారంటే అందుకు టీసీఎస్ చేస్తున్న దోహదం విస్మరించలేనిది. గత ఆర్థిక సంవత్సరంలో టాటా గ్రూప్ ఆర్జించిన 1 లక్షా 70 వేల కోట్ల రూపాయల నికరలాభంలో సింహభాగం టీసీఎస్ ద్వారా సమకూరింది. టీసీఎస్ విజయాలకు తెలుగు యువ ఇంజినీర్లు కూడా ప్రధాన కారకులు అనేది ఒక వాస్తవం.అవిభక్త భారతదేశంలో టాటా గ్రూప్ నెలకొల్పిన ఎయిర్ ఇండియానే ఇప్పటికీ భారత్‌లో సగటు భారతీయుడి విమానయాన సంస్థ. స్వాతంత్ర్యానంతరం జాతీయీకరణ అయిన ఈ సంస్థ నిరంతరం నష్టాలతో నడుస్తుండేది. ప్రైవేటీకరణ అనంతరం 2022లో టాటా గ్రూపే మళ్లీ దీన్ని స్వాధీనం చేసుకున్నది. కారణమేమైనప్పటికీ విదేశీ విమానయాన సంస్థలు, ముఖ్యంగా గల్ఫ్ దేశాల సంస్థలతో పోటీపడలేక ఎయిర్ ఇండియా నష్టాలను చవిచూస్తోంది! భారత పౌరవిమానయాన విపణిలో ఎమిరేట్స్, ఖతర్ ఎయిర్‌వేస్ లాభాలను ఆర్జిస్తుండగా ఎయిర్ ఇండియాకు మాత్రం నష్టాలు వస్తున్నాయి. టాటా గ్రూప్ స్వాధీనం చేసుకున్న అనంతరం కూడా ఎయిర్ ఇండియా గత ఆర్థిక సంవత్సరంలో రూ.22,238 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఫలితంగా ఎయిర్ ఇండియా తన మనుగడను నిలబెట్టుకునేందుకు ఏటా తన మాతృసంస్థ టాటా గ్రూప్ నుంచి నిధులు కోరడం పరిపాటి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఎయిర్ ఇండియా వద్ద విమానాలు లేకపోవడమే అది చవిచూస్తున్న నష్టాలకు ఒక ప్రధాన కారణం. కనుకనే విజయవాడ, విశాఖపట్టణం ఇత్యాది నగరాల నుంచి మరిన్ని అంతర్జాతీయ, జాతీయ విమాన సర్వీసులను నడపాలనే ప్రజల ఆకాంక్షను ఎయిర్ ఇండియా నెరవేర్చలేకపోతున్నది. విమానాల కొరతను అధిగమించేందుకై భారీగా 470 విమానాలను కొనుగోలు చేసేందుకు ఎయిర్ ఇండియా పూనుకున్నది. ఈ కొనుగోళ్లకు టాటా గ్రూప్ నిధులు సమకూర్చవల్సి ఉంది. ఈ నేపథ్యంలో టాటా గ్రూప్‌లో 66 శాతం వాటా ఉన్న అసలు యజమానులైన టాటా ట్రస్టుల అభీష్టానికి విరుద్ధంగా యాజమాన్య మార్పిడి దిశగా జరుగుతున్న ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వ్యాపార సంస్థే అయినప్పటికీ మేరా భారత్ మహాన్‌లో టాటా గ్రూప్ తన వంతు పాత్రను ప్రశస్తంగా పోషించిందన్న వాస్తవాన్ని విస్మరించకూడదు.

16 విమాన సర్వీసులు రద్దు



మురసు తుఫాన్ ప్రభావంతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం 16 విమాన సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. జీఎంఆర్ అధికారుల కథనం ప్రకారం.. తుఫాన్ ప్రభావంతో ఏపీలోని విజయవాడ, రాజమండ్రిలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. అక్కడ వాతావరణం అనుకూలించకపోవడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వెళ్లాల్సిన

8 విమానాలు రద్దు కాగా, పై రెండు ప్రాంతాల నుంచి రావాల్సిన మరో 8 విమాన సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు ఎయిర్‌పోర్టులో ఆందోళనకు దిగారు. ఎయిర్‌లైన్స్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

సంపాదకీయం

విభజన కాలంలో పృథ్వీరాజ్ నాటకోద్యమం



స్వాతంత్ర్యోద్యమం ఉధృతంగా సాగుతున్న ?1940ల కాలంలో, విభజన పరిస్థితుల మధ్య దేశం అట్టుడుకుతున్న సమయంలో, ఒక నటుడు జాతిని మేల్కొలిపే బాధ్యతను భుజాన వేసుకున్నాడు. బ్రిటిష్ నిషేధాలను బద్దలు కొట్టి నాటకాలను ప్రదర్శించి దేశభక్తిని చాటుకున్నాడు. ఆయనే భారత సినీ, నాటక రంగాలను నాలుగు దశాబ్దాల పాటు ప్రభావితం చేసిన పృథ్వీరాజ్ కపూర్.పృథ్వీరాజ్ కపూర్ 1906 నవంబరు 3న లయల్ పూర్‌లో (నేటి పాకిస్థాన్‌లోని ఫైసలాబాద్‌లో) జమీందారీ కుటుం బంలో జన్మించాడు. నటనా రంగంలోకి రావాలన్న ఆకాంక్షతో న్యాయశాస్త్ర అధ్యయనాన్ని మధ్యలోనే ఆపేశాడు. నటన కోసమే 1928లో పెషావర్ నుంచి కలకత్తాలోకి అడుగుపెట్టాడు. అక్కడి 'న్యూ థియేటర్స్'లో పనిచే శాడు. ఆ తరువాత బొంబాయికి మారాడు. 21 ఏళ్ల యువకుడిగా బొంబా యిలో అడుగుపెట్టినప్పటి నుంచి నాటకరంగం పట్ల తనకున్న తపనను మనసులో సజీవంగా దాచుకున్నాడు. ఆయన బలమైన కళాతృష్ణ 'గ్రాంట్ అండర్సన్ థియేటర్'తో తీరింది. ఆంగ్ల నాటకాలు ప్రదర్శించే ఈ కంపెనీలో షేక్‌స్పియర్ నాటకాలు ప్రదర్శించాడు. తర్వాత సినిమాలు తీస్తూ బిజీగా ఉన్నప్పటికీ నాటకాల పట్ల ప్రత్యేక ఆసక్తితో 1944 జనవరి 15న 'పృథ్వీ థియేటర్స్' అనే నాటక సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ తమ నాటకాలను బొంబాయికే పరిమితం చేయకుండా దేశం నలుమూలలా పర్యటించింది. ఆ ప్రదర్శనలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మొదటి నాటకంగా కాళిదాసు 'శకుంతల' నాటకాన్ని అరవై మందితో కూడిన పెద్ద బృందంతో 1944 మార్చి 15న ప్రదర్శించాడు. ఈ నాటక ప్రదర్శన రెండు నెలల పాటు నిరంతరం సాగింది. నాటి బ్రిటిష్ ప్రభుత్వం సెన్సార్‌షిప్‌ను ఎదుర్కొని పృథ్వీరాజ్ 1945లో 'దీవార్' నాటకాన్ని ప్రదర్శించాడు. అవిభాజ్య భారతదేశం ఒక సంధి దశలో నిలబడిన చారిత్రక సందర్భంలో... దేశం విభజన జరిగితే కలిగే విషాదాన్ని గురించి హెచ్చరిస్తూ, విభజన పూర్వమే ఈ నాటకాన్ని ప్రదర్శించాడు. తొలుత ఈ నాటకం పట్ల ముస్లిం లీగ్‌కు, ముఖ్యంగా జిన్నాకు అభ్యంతరాలు ఉండడంతో నాటి బ్రిటిష్ ప్రభుత్వం ప్రదర్శనకు నిరాకరించింది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం పోరాడి పృథ్వీరాజ్ అనుమతి పొందాడు. నిబ్బరంగా కనిపించే సర్దార్ పటేల్ సైతం ఈ నాటకం చూసి కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. ఈ ప్రదర్శన భారతీయ నాటక రంగంలో ఒక చారిత్రక ఘట్టం.స్వాతంత్ర్యం తర్వాత 1948లో 'గద్దార్' నాటక ప్రదర్శనకు పూనుకున్నాడు. దేశంలో నెలకొన్న ఉద్రిక్త వాతావరణం దృష్ట్యా 'గద్దార్' నాటకానికి బొంబాయి సెన్సార్ అనుమతి ఇవ్వడానికి వెనుకాడింది. పృథ్వీరాజ్ నాటి ప్రధాని నెహ్రూను కలిసి ఆయన సూచన మేరకు మౌలానా ఆజాద్ ముందు నాటకాన్ని ప్రదర్శించాడు. నాటక ప్రాధాన్యాన్ని గుర్తించిన ఆజాద్... పృథ్వీ థియేటర్ ప్రదర్శనలన్నింటికీ అనుమతిని ఇప్పించి, బృంద ప్రదర్శనల రైల్వే రాయితీ కల్పించాడు. భారత స్వాతంత్ర్య తొలి వార్షికోత్సవం సందర్భంగా 1948 ఆగస్టు 15న 'గద్దార్' నాటకాన్ని బొంబాయిలో ప్రదర్శించారు. దక్షిణాది పర్యటనలో 1949 జూన్‌లో హైదరాబాద్‌లో ఈ నాటకాన్ని ప్రదర్శించారు. దేశ విభజనకు దారితీసిన పరిస్థితులు, శరణార్థుల ఆక్రందనలు, బిడ్డలను కోల్పోయిన తల్లుల విషాదానికి గద్దార్ నాటకం అద్దం పడుతుంది. పృథ్వీరాజ్ కపూర్ 'ఆహూతి' (1949) నాటకం దేశ విభజన అల్లర్లలో అపహరణకు గురైన మహిళలు ఎదుర్కొన్న అవమానాన్ని ఆవిష్కరించింది. 'పఠాన్' (1947) నాటకంలో సరిహద్దు ప్రాంతంలో హిందూ, ముస్లింల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలను మానవీయ కోణంతో ఆవిష్క రించాడు.సినిమా రంగం దేశ విభజనను ప్రస్తావించడానికి వెనుకాడిన సమయంలో, పృథ్వీరాజ్ నాటకాల రూపంలో ఆ అంశాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లాడు. అందుకే 1951 నాటికి పృథ్వీరాజ్ కపూర్, ఆయన కుమారుడు రాజ్‌కపూర్ చిత్రాలపై పాకిస్థాన్ ఒక అనధికారిక నిషేధాన్ని అమలు చేసిందని రచయిత సల్మా సిద్దిఖీ 'ఎవాక్యూయా సినిమా' పుస్తకంలో రాశాడు.16 సంవత్సరాల (1944--1960) పాటు పృథ్వీరాజ్ తన బృందంతో భారతదేశం అంతటా విస్తృతంగా పర్యటిస్తూ థియేటర్లు, సినిమా హాళ్ల నుంచి పాఠశాలలు, బహిరంగ మైదానాల వరకు వివిధ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చాడు. అయితే 'పృథ్వీ థియేటర్స్' ఎన్నడూ నిజమైన ఆర్థిక స్థిరత్వాన్ని సాధించలేదు. పృథ్వీరాజ్ సినీ నటుడిగా సంపాదించిన డబ్బుతో దాని అప్పులను తీర్చవలసి వచ్చేది. అయినా ఆ విధంగానే ఆ సంస్థ దేశ సాంస్కృతిక స్వరూపానికి గణనీయంగా దోహద పడింది. దాని ప్రభావం ఈనాటికీ స్పష్టంగా కనిపిస్తుంది. 'పృథ్వీ థియే టర్స్' ద్వారా చిత్ర పరిశ్రమకు వచ్చిన అసంఖ్యాక నటులు, సంగీత కారులు, స్వరకర్తలు, రచయితలు, సాంకేతిక నిపుణుల ద్వారా కూడా ఈ విజయం ఎంతటిదో మనం అంచనా వేయవచ్చు. ఆ జాబితా గత అరవై ఏళ్ల హిందీ సినిమాలోని ప్రముఖులందరి పేర్ల సమాహారంలా ఉంటుంది.

అక్టోబరు, నవంబరులోనే తుపాను లెందుకు ఎక్కువ?



-మురసు,అర్నబ్, హుద్ హుద్, తిత్లీ, మొంథా, ఒగ్ని

-గత కొన్నేళ్లలో వచ్చిన తుపానుల పేర్లు ఇవి.

-ఇవన్నీఅక్టోబరు,నవంబరు నెలల్లో సంభవించించినవే!

-సముద్రోష్ణోగ్రతలు,వాయు వేగ గమనంతీరు కీలకం?

-1891నుంచి2025మధ్య తుపానులు 1261?

-ఏపీలోనే ఎక్కువగా తీరం దాటు తుంటాయిఎందుకు?

-ఏపీలో 1053.07 కిమీ పొడవైన సుదీర్ఘ తీరం?

వీటన్నింటికీ ఒక పోలిక ఉంది. అదేంటని అనుకుంటున్నారా! ఇవన్నీ అక్టోబరు, నవంబరు నెలలో సంభవించాయి.

ఏటా బంగాళాఖాతంలో ఏర్పడుతున్న తుపానులలో ఎక్కువగా ఈ రెండు నెలల్లోనే ఉంటున్నాయని భారత వాతావరణ శాఖ చెబుతోంది.

ఇంతకీ అక్టోబరు, నవంబరు నెలల్లోనే ఎక్కువగా తుపానులు ఏర్పడ్డానికి కారణమేమిటనే విషయంపై భారత వాతావరణ శాఖ, ఇన్ కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఒషియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) శాస్త్రవేత్తలతో పాత్రికేయ ప్రతినిధుల బృందం మాట్లాడింది.

ఈ తుపానులు ఏర్పడటంలో సముద్ర ఉష్ణోగ్రతలు కీలక పాత్ర పోషిస్తాయని ఇన్ కాయిస్ శాస్త్రవేత్త బి.శివయ్య పాత్రికేయ ప్రతినిధులతో చెప్పారు.

1891 సంవత్సరం నుంచి తుపానుల లెక్క ఇలా

తుపానుల లెక్కింపు అనేది భారత వాతావరణ శాఖ 1891 నుంచి ప్రారంభించింది.

1891 నుంచి 2025 మధ్య తుపానులు 1261

భారత వాతావరణ శాఖ నుంచి సేకరించిన సమా చారం ప్రకారం 1891 నుంచి 2025 మధ్య బంగా ళాఖాతంలో వాయుగుండాలు, తుపానులు, తీవ్ర తుపానులు కలిపి 1261 ఏర్పడ్డాయి.

వీటిల్లో ఎక్కువగా రెండు నెలల కాలంలో అంటే అక్టో బరు, నవంబరులోనే వచ్చాయి.

అంతేకాదు, ఈ రెండు నెలల్లో వచ్చే తుపానుల తీవ్రత కూడా ఎక్కువగా ఉంది.

బంగాళాఖాతంలో 1891 నుంచి 2025 వరకు తుపానులు, తీవ్ర తుపానులు కలిపి 541 వచ్చి నట్లుగా భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఇందులో అక్టోబరులో 96, నవంబరులో 126లో ఏర్పడ్డాయి.

తిరోగమనం(పోస్ట్ మాన్ సూన్) తర్వాత తుపానులు ఎక్కువగా తూర్పు తీరం వైపున ఏర్పడుతుంటాయని వాతావరణ కేంద్రం సంచాల కురాలు కె.నాగరత్న పాత్రికేయ ప్రతినిధులతో చెప్పారు.

పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే అల్పపీడనాలు అండమాన్ కింద నుంచి బంగాళాఖాతంలోకి వచ్చి చేరుతుంటాయి.

రుతుపవనాల ముందు మయన్మార్ తీరంలో సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుంటాయి. దానివల్ల అటువైపు తుపానులు వెళుతుంటాయి.

కానీ, రుతుపవనాల తిరోగమనం తర్వాత బంగాళా ఖాతంలో తూర్పు తీరంవైపు సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. దానివల్ల తూర్పు తీరంవైపు తుపానుల గమనం ఉంటుంది. ఇందుకు గాలుల గమనం కూడా సహకరిస్తుందని చెప్పారు నాగరత్న.

ఈ సమయంలో బంగాళాఖాతంలో సముద్రపు ఉష్ణోగ్రతలు సగటున 26.5 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటాయని వివరించారు.

ఇదే విషయంపై ఇన్ కాయిస్ శాస్త్రవేత్త బి.శివయ్య పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు.

సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు రెండు సీజన్లలో ఎక్కువగా రికార్డవుతుంటాయి. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఒకసారి అక్టోబరు, నవంబరు సీజన్లలో మరో సారి ఎక్కువగా ఉంటాయని బి.శివయ్య చెప్పారు.

రుతుపవనాల తర్వాత శీతాకాలం వచ్చి సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు తగ్గడానికి కొంత ఆలస్యం అవుతుందని వివరించారు.

ఈ పరిస్థితులతో అల్పపీడన ద్రోణి ఏర్పడటానికి పరిస్థితులు సహకరిస్తాయి అని చెప్పారు.

తీరంలో ఉండే మలుపులు, సముద్రంలో నదులు కలిసే ప్రాంతాలు కూడా తుపానులను ఆకర్షిం చడానికి కారణమవుతాయని చెప్పిన వాతావరణ కేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న

-ఏపీలోనే ఎక్కువగా తీరం దాటు తుంటాయిఎందుకు ?

బంగాళాఖాతంలో ఏర్పడే తుపానులు ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా తీరం దాటడాన్ని గమని స్తుంటాం.

-ఏపీలో 1053.07 కిమీ పొడవైన సుదీర్ఘ తీరం?

ఆంధ్రప్రదేశ్‌కు 1053.07 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరం ఉండగా, ఒడిశాకు

574.71 కిలోమీటర్ల పొడవైన తీరం ఉంది.

తీరం పొడవు, తీరంలోని పరిస్థితుల దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ వద్ద తుపానులు ఎక్కువగా తీరం దాటుతు ంటాయని చెప్పారు నాగరత్న.

మచిలీపట్నం, నరసాపురం, కాకినాడ వద్ద తీరంలో మలుపులు ఉంటాయి.

గోదావరి, కృష్ణా నదులు కలిసే ప్రాంతాలున్నాయి. తీరంలో ఉండే మలుపులు, సముద్రంలో నదులు కలిసే ప్రాంతాలు కూడా తుపానులను ఆకర్షిం చడానికి కారణమవుతాయని వివరించారు.

-మరి కొన్ని తుపానులు ఎప్పుడెప్పుడంటే?

2026 అక్టోబరు అర్నబ్ అతి తీవ్ర తుపాను ఆంధ్ర ప్రదేశ్‌లోని నర్సాపురం సమీపంలో తీరం దాటింది. ఏపీపై పెను ప్రభావం చూపించింది.

2026 నవంబరు మురసు తీవ్ర తుపాను ఇది ఆంధ్ర ప్రదేశ్ తీరంలోని నెల్లూరు సమీపంలో తీరం దాటింది.

2014 అక్టోబరు హుద్ హుద్ తీవ్ర తుపాను ఏపీలో విశాఖపట్నంపై విరుచుకుపడింది.

ఏపీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రికార్డుల ప్రకారం ఉత్తరాం ధ్రలోని విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. పెను విధ్వం సం సృష్టించింది.

ఇవేకాకుండా, ఏపీ చరిత్రలో అత్యంత తీవ్రమైన తుపానుగా కోస్తా తీర ప్రాంతవాసులు చెప్పుకొనే దివి సీమ తుపాను లేదా దివిసీమ ఉప్పెన కూడా 1977 నవంబరులోనే వచ్చింది.

ఈ తుపాను కారణంగా 24 లక్షల మంది ప్రభావితం అయ్యారు. పదివేల మందికిపైగా చనిపోయారని అంచనా.

1996 కాకినాడలో వచ్చిన తుపాను కూడా నవంబరు నెలలో సంభవించింది.

2012లో కోస్తా జిల్లాలను కుదిపివేసిన నీలం తుపాను కూడా నవంబరులోనే సంభవించింది.

-అల్పపీడనం నుంచి సూపర్ తుపాను వరకు?

సముద్రంలో ఏర్పడే అల్పపీడన ద్రోణి బలపడితే వాయుగుండగా మారుతుంది. వాయుగుండం బల పడి తీవ్ర వాయుగుండం.. ఆ తర్వాత తుపానుగా మారుతుంది.

తుపానులలో గాలుల వేగాన్ని బట్టి విభజన ఉంటుందని భారత వాతావరణ శాఖ చెబుతుంది.


ప్రభావాన్ని బట్టి తుపాను లేదా తీవ్ర తుపాను లేదా అతి తీవ్ర తుపానుగా వాతావరణ శాఖ వర్గీకరిస్తుంది. గాలుల వేగాన్ని బట్టి విభజన ఉంటుంది.

గంటకు 31 కిలోమీటర్ల కంటే తక్కువగా గాలుల వేగం ఉంటే అల్పపీడన ద్రోణిగా పరిగణిస్తారు.

గంటకు 31-49 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటే వాయుగుండం, 50-61 కిలోమీటర్ల వేగం ఉంటే తీవ్ర వాయుగుండంగా పిలుస్తారు.

గంటకు 62-88 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటే తుపాను, 89-117 కిలోమీటర్ల వేగంతో గా లులు ఉంటే తీవ్ర తుపాను, 118-167 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తే అతి తీవ్ర తుపానుగా వాతా వరణ శాఖ చెబుతుంది.

అదే 168-221 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తే అత్యంత తీవ్రమైన తుపాను, 222 కిలోమీటర్లకు పైబడి గాలులు వస్తే సూపర్ తుపానుగా చెబుతారని వాతావరణ శాస్త్రవేత్తలు తమ అభిప్రాయంలో వివరి ంచారు.



అధిక సాంద్రత పత్తి సాగు అమలుతీరును పరిశీలించిన సీనియర్ శాస్త్రవేత్త డా.ప్రియాంక్ గైక్వాడ్



కపాస్ క్రాంతి పథకం – మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ లో భాగంగా జిల్లాలో చేపట్టిన అధిక సాంద్రత పత్తి సాగు అమలు తీరును నాగ్ పూర్ లోని కాటన్ డెవలప్ మెంట్ డైరెక్టరేట్ సీనియర్ శాస్త్రవేత్త డా.ప్రియాంక్ గైక్వాడ్ పరిశీలించారు. మంగళవారం మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని రైతు ఏనుగు ఆశిరెడ్డి పత్తి చేను ను సందర్శించి సాగు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.పంట పరిస్థితి బాగుందని, ఎకరాకు15 క్వింటాళ్ల దిగుబడి వస్తుం దని రైతులు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేసారు. జిల్లా లోని ప్రతి రైతులంతా ఈ పద్ధతిలో సాగుచేసి అధిక దిగుబడి సాధించాలని సూచించారు.నీటిలో కరిగే స్థూల,సూక్ష్మ పోషకాలు వాడుతూ, రసం పీల్చే పురుగులను నివారించాలని, మెపిక్వాట్ క్లోరైడ్ తో మొక్కల ఎదుగుదలని నియంత్రిస్తే 24000 మొక్కల ద్వారా మొక్కకు పది నుండి పదిహేను కాయలు కాసిన కూడా10 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి రావడానికి అవకాశం ఉందని తెలిపారు.ఈ అవకా శాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని,వచ్చే సంవత్సరం వానకాలంలో అధిక సాంద్రతలో పత్తి పంట వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ అధికారి ఎల్తూరి సురేఖ,ఏడీఏ బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి, ఏఈఓ సైండ్ల కనకరాజు,రైతులు పాల్గొన్నారు.

టీమిండియాకు గుడ్ న్యూస్.. ఫిట్‌నెస్ నిరూపించుకుని న్యూజిలాండ్ బయల్దేరిన ప్రసిద్ధ్ కృష్ణ



భారత క్రికెట్ జట్టుకు శుభవార్త. కొంతకాలంగా తొడ కండరాల గాయంతో జట్టుకు దూరమైన ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ పూర్తిగా కోలుకున్నాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ నిరూపించుకున్న అతను.. న్యూజిలాండ్ పర్యటనకు బయల్దేరాడు. ప్రస్తుతం ఫాస్ట్ బౌలర్ల కొరతతో ఇబ్బంది పడుతున్న టీమిండియాకు అతని పునరాగమనం పెద్ద ఊరటనిచ్చే అంశం. ఐఏఎన్ఎస్ కథనం ప్రకారం.. నవంబర్ 1, 2 తేదీల్లో ప్రసిద్ధ్ కృష్ణకు మ్యాచ్ సిమ్యులేషన్ సెషన్లు నిర్వహించారు. అందులో అతని ఫిట్‌నెస్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన బీసీసీఐ వైద్య బృందం, పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అతను వెంటనే న్యూజిలాండ్‌కు పయనమయ్యాడు. అక్కడ ఇండియా-ఎ జట్టుతో కలిసి, నవంబర్ 7 నుంచి న్యూజిలాండ్-ఎ జట్టుతో జరగనున్న మూడో రెడ్-బాల్ మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు.సెప్టెంబర్ 30న వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో ప్రసిద్ధ్ గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు బౌలింగ్ సమస్యలతో సతమతమవుతోంది. సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు వన్డే సిరీస్‌కు విశ్రాంతినిచ్చారు. మరోవైపు, హర్షిత్ రాణా గాయంతో సిరీస్ మొత్తానికీ దూరమయ్యాడు. మహమ్మద్ సిరాజ్ కూడా తొలి మూడు వన్డేల అనంతరం టెస్టులకు సిద్ధమయ్యేందుకు జట్టును వీడనున్నాడు. ఈ నేపథ్యంలో ప్రసిద్ధ్ రాక జట్టుకు ఎంతో కీలకంగా మారింది.టెస్ట్ సిరీస్‌కు ముందు ఇండియా-ఎ తరపున ఆడటం ద్వారా న్యూజిలాండ్ పిచ్‌లు, అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ప్రసిద్ధ్ కు ఇది చక్కటి అవకాశం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటీసీ) ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్‌కు ఈ టెస్ట్ సిరీస్ ఎంతో ముఖ్యం. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. టీమిండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్ నవంబరు 19 నుంచి జరగనుంది.

బిజినెస్

భారత మార్కెట్‌లోకి హోండా తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ.. 'ఆల్ఫా' పేరుతో డిసెంబర్‌లో ఎంట్రీ!

ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం హోండా కార్స్ ఇండియా, భారత ఎలక్ట్రిక్



వాహన (ఈవీ) మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు సర్వం సిద్ధం చేసుకుంది. దేశంలో తాము విడుదల చేయబోయే మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీకి 'హోండా ఆల్ఫా' అని అధికారికంగా పేరు పెట్టినట్లు ప్రకటించింది. ఈ సరికొత్త ఎలక్ట్రిక్ కారును డిసెంబర్ 2న ప్రపంచవ్యాప్తంగా ఆవిష్కరించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఈ ప్రకటనతో భారత ఈవీ మార్కెట్‌లో కొత్త పోటీకి తెరలేచింది.గతేడాది జపాన్ మొబిలిటీ షోలో ప్రదర్శించిన 'హోండా 0 ఆల్ఫా' కాన్సెప్ట్ ఆధారంగా ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని అభివృద్ధి చేశారు. ఫ్యూచరిస్టిక్ డిజైన్‌తో ఆకట్టుకున్న ఆ కాన్సెప్ట్ వాహన శైలిలోనే తుది ఉత్పత్తి కూడా ఉండొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి ఊతమిచ్చేలా ఈ వాహనాన్ని పూర్తిగా మన దేశంలోనే తయారు చేయడం ఒక కీలక పరిణామం. ఇక్కడి ప్లాంట్‌లో ఉత్పత్తి చేసి దేశీయ అవసరాలకు విక్రయించడంతో పాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయాలని హోండా లక్ష్యంగా పెట్టుకుంది.భారత రోడ్డు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ కారును తీర్చిదిద్దేందుకు కంపెనీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. గత మార్చి నెల నుంచి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 'ఆల్ఫా'ను విస్తృతంగా రోడ్ టెస్టింగ్ చేశారు. ఈ కఠిన పరీక్షల ద్వారా వాహన పనితీరు, బ్యాటరీ సామర్థ్యం, మన్నిక వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

భారత్‌తో కయ్యాలు.. పాకిస్థాన్‌కు రూ.3.5 లక్షల కోట్ల నష్టం!



భారత్‌తో వాణిజ్య సంబంధాలు నిలిచిపోవడంతో 2019 నుంచి ఇప్పటివరకు పాకిస్థాన్‌కు సుమారు 40 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.3.5 లక్షల కోట్ల) ఆర్థిక నష్టం వాటిల్లిందని పాక్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఛైర్మన్ నూర్ మహమ్మద్ ఖసూరి వెల్లడించారు. పుల్వామా ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వాణిజ్య బంధాలు దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల కోసం ఇప్పుడు పాక్ దూర ప్రాంతాల్లోని దేశాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. దీంతో సరుకు రవాణా ఛార్జీలు పెరగడంతో పాటు వస్తువులు చేరేందుకు ఎక్కువ సమయం పడుతోందని వివరించారు.భారత్ నుంచి ముడిసరుకులు దిగుమతి చేసుకునే పాకిస్థాన్ ఔషధ రంగంపై ఈ పరిణామం ప్రభావం చూపిందని ఖసూరి పేర్కొన్నారు. భారత్‌తో తిరిగి వాణిజ్యం ప్రారంభిస్తే ఏటా 2 నుంచి 3 బిలియన్ డాలర్లు ఆదా చేయవచ్చని అంచనా వేశారు. దేశీయంగా పత్తి ఉత్పత్తి తగ్గడంతో వస్త్ర పరిశ్రమకు అదనంగా 5 బిలియన్ డాలర్ల భారం పడిందన్నారు. దీంతో బ్రెజిల్, ఈజిప్ట్, చైనా, అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని తెలిపారు. పత్తి పండించే ప్రాంతాల్లో రైతులు చెరకు సాగు వైపు మళ్లుతుండటంతో భవిష్యత్తులో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చక్కెర, ఎరువులు, సిమెంట్, పెట్రోలియం ఉత్పత్తులు, ఇనుము, ఉక్కు, కూరగాయలు, భారీ యంత్రాల కోసం కూడా పాకిస్థాన్ దూర దేశాలపై ఆధారపడుతోందని ఖసూరి చెప్పారు. భారత్‌తో వాణిజ్యం పునరుద్ధరిస్తే రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు సరఫరా వ్యవస్థ మెరుగుపడుతుందని, పెట్రోలియం దిగుమతుల భారం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. గతంలో భారత పర్యాటకులు పాకిస్థాన్‌లోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలతో పాటు వారి పూర్వీకుల గ్రామాలను సందర్శించేవారని, వాణిజ్య సంబంధాలు తెగిపోవడంతో ఆ పర్యాటక ఆదాయాన్నీ కోల్పోయామని తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, కుటుంబ సంబంధాలు మెరుగైన ప్రాంతీయ సహకారానికి పునాదిగా నిలవగలవని పేర్కొన్నారు.

లాభాల్లో ఎస్‌బీఐ దూకుడు.. మూడు నెలల్లో రూ.23,038 కోట్లు



దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బీఐ 2026-27 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో మంచి ఫలితాలు నమోదు చేసింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 14.3 శాతం పెరిగి రూ.23,038 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు రూ.20,160 కోట్ల లాభాన్ని ఆర్జించింది. వడ్డీ ఆదాయంలో వృద్ధి, రుణ నష్టాల కోసం కేటాయింపులు తగ్గడం లాభం పెరగడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 15 శాతం పెరిగి రూ.49,143 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో ఇది రూ.42,847 కోట్లుగా ఉంది. రుణాలపై వచ్చిన వడ్డీకి, డిపాజిట్లపై చెల్లించిన వడ్డీకి మధ్య ఉన్న తేడానే నికర వడ్డీ ఆదాయం. మరోవైపు, నిర్వహణ లాభం మాత్రం 1.4 శాతం తగ్గి రూ.26,937 కోట్లకు పరిమితమైంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ.27,311 కోట్లుగా నమోదైంది. ఈసారి రూ.7,288 కోట్ల మేర ఒకేసారి వచ్చిన ఆదాయం కూడా బ్యాంకు లాభానికి అదనపు ఊతమిచ్చింది.రుణాల నాణ్యతలోనూ ఎస్‌బీఐ మెరుగుదల సాధించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తుల (జీఎన్‌పీఏ) నిష్పత్తి 1.39 శాతానికి తగ్గింది. జూన్ త్రైమాసికంలో ఇది 1.47 శాతంగా ఉంది. నికర నిరర్థక ఆస్తుల (ఎన్ఎన్‌పీఏ) నిష్పత్తి కూడా 0.38 శాతం నుంచి 0.36 శాతానికి దిగివచ్చింది. రుణ నష్టాల కోసం చేసిన కేటాయింపులు గత ఏడాది ఇదే కాలంలోని రూ.5,400 కోట్ల నుంచి రూ.4,217 కోట్లకు తగ్గాయి.

సాంత ఖర్చుతోనే సింధు, లక్ష్యసేన్ విజయాలు.. భారత షట్లర్లకు నిధుల కష్టాలు!



భారత బ్యాడ్మింటన్ స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్ యూరప్ పర్యటనలో టైటిళ్లు గెలిచి సత్తా చాటారు. అయితే ఆ టోర్నీలకు వెళ్లేందుకు అవసరమైన ఖర్చుల విషయంలో వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫిన్లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీల్లో జరిగిన నాలుగు టోర్నీలకు భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) నిధులు విడుదల చేయలేదని సమాచారం. 'ఇండి యన్ ఎక్స్ ప్రెస్'ను ఉటంకిస్తూ 'ఇండియా టుడే' కథనం ప్రకారం.. ప్రయాణం, భోజనం, వసతి ఖర్చులను ఆటగాళ్లే భరించాల్సి వచ్చింది. నిధులు అందకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన సింధు.. కొంత ఖర్చును తానే భరించానని, ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సంస్థ కూడా సాయం చేసిందని తెలిపింది. నిధుల కొరత ప్రభావం ఆటగాళ్ల సహాయక సిబ్బంది పైనా పడింది. కోచ్‌ల ఖర్చులు భరించలేక కొందరు వారిని వెంట తీసుకెళ్ల లేకపోయారు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అష్మితా చాలిహా, డెన్మార్క్ ఓపెన్‌లో తన్వీ శర్మ కోచ్ సహాయం లేకుండానే పోటీపడ్డారు. నిధులు నిలిచిపోవడానికి కారణంపై భిన్న కథనాలు వెలు వడ్డాయి. ఆసియా క్రీడల్లో భారత బ్యాడ్మింటన్ జట్టు ప్రదర్శన దీనికి కారణమై ఉండొచ్చని కొందరు అను మానించినా.. ఆ వాదనను సాయ్ అధికారి ఖండిం చారు. టోర్నీలకు 30 రోజుల ముందుగా సమర్పిం చాల్సిన ప్రతిపాదనను బ్యాడ్మింటన్ సంఘం (బీఏఐ) గడువులోగా ఇవ్వకపోవడంతో నిధులు విడు దల కాలేదని వివరించారు. నిధుల ఇబ్బందుల నేపథ్యం లోనూ భారత ఆటగాళ్లు మంచి ఫలితాలు సాధిం చారు. జర్మనీలో జరిగిన హైలో ఓపెన్‌లో లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలవగా, సింధు మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది. ఈ ఏడాది ఆమెకు ఇది రెండో టైటిల్. మరోవైపు, రాబోయే టోర్నీలకు నిధుల సాయం పునరుద్ధరిస్తామని సాయ్ తెలిపినట్లు 'ఇండి యన్ ఎక్స్‌ప్రెస్' పేర్కొంది. అయితే యూరప్ పర్యట నలో ఆటగాళ్లు స్వయంగా పెట్టుకున్న ఖర్చులను తిరిగి చెల్లించబోమని స్పష్టం చేసినట్లు తెలిపింది.

ఇక భువనేశ్వర్ కెరీర్ ముగిసినట్లేనా? అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు!



టీమిండియా సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అంతర్జాతీయ కెరీర్‌పై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో భువనేశ్వర్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదని అభిప్రాయపడ్డాడు. భారత జట్టులోకి అతడి పునరాగమనానికి మార్గం దాదాపు మూసుకు పోయినట్లేనని వ్యాఖ్యానించాడు. ఇదే సమయంలో మరో సీనియర్ పేసర్ మహమ్మద్ షమీకి తిరిగి జట్టులో చోటు దక్కాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. భువనేశ్వర్ ఐపీఎల్‌లో చూపిన ఫామ్‌ను అంతర్జా తీయ క్రికెట్‌లో పునరావృతం చేయలేకపోయాడని అశ్విన్ పేర్కొన్నారు. ఐపీఎల్ ప్రదర్శనకు, న్యూజి లాండ్‌తో సిరీస్‌లో అతడి బౌలింగ్‌కు ఆకాశానికి, భూమికి ఉన్నంత తేడా ఉందన్నాడు. ముఖ్యంగా బౌలింగ్‌లో వేగం, రన్‌అప్, తీవ్రత తగ్గినట్లు కనిపిస్తో ందని అభిప్రాయపడ్డాడు. అనుభవజ్ఞులు తిరిగి జట్టులోకి రావాలంటే తమ సత్తా నిరూపించుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు. మరోవైపు, ప్రస్తుతం రంజీ ట్రోఫీలో బౌలింగ్ చేస్తున్న మహమ్మద్ షమీ మంచి లయలో ఉన్నాడని అశ్విన్ చెప్పాడు. అతడి బౌలింగ్ చూస్తుంటే భువనేశ్వర్‌తో పోలిస్తే మెరుగైన ఫామ్‌లో ఉన్నట్లు అనిపిస్తోందన్నాడు. షమీకి మరో సారి భారత జట్టులో అవకాశం ఇవ్వాలని తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. న్యూజిలాండ్‌తో తొలి మూడు టీ20ల్లో భువనేశ్వర్ 139 పరుగులు సమర్పించుకుని ఒక వికెట్ మాత్రమే తీశాడు. అతడి ఎకానమీ రేటు 11.58గా నమోదైంది. ఈ గణాంకాల నేపథ్యంలో అశ్విన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

స్పోర్ట్స్

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ భారత బ్యాటింగ్ ఆర్డర్‌పై గిల్ కీలక ప్రకటన



న్యూజిలాండ్‌తో జరిగే ఐదు వన్డేల సిరీస్‌కు భారత బ్యాటింగ్ కూర్పుపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టత ఇచ్చాడు. తొలి నాలుగు స్థానాల్లో కుడిచేతి వాటం బ్యాటర్లే ఉంటారని వెల్లడించాడు. తాను, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ టాప్-4లో బ్యాటింగ్‌కు దిగుతామని తెలిపాడు. బుధవారం ఆక్లాండ్‌లో తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఐదు, ఆరో స్థానాల్లో మాత్రం పరిస్థితులకు అనుగుణంగా బ్యాటర్లను మార్చే ఆలోచనలో ఉన్నట్లు గిల్ చెప్పాడు. ఎడమచేతి వాటం బ్యాటర్ అవసరమైతే అక్షర్ పటేల్‌ను ముందుగా పంపిస్తామని, మ్యాచ్ పరిస్థితిని బట్టి కేఎల్ రాహుల్‌ను కూడా ఆ స్థానాల్లో ఆడిస్తామని వివరించాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో కొంత వెసులుబాటు ఉంటుందని ప్రీ-మ్యాచ్ మీడియా సమావేశంలో పేర్కొన్నాడు. తన మెడ గాయం గురించి వస్తున్న ఆందోళనలను గిల్ తోసిపుచ్చాడు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందీ లేదని చెప్పాడు. దాదాపు గంటన్నర పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశానని, ఫీల్డింగ్ కూడా ఎలాంటి సమస్య లేకుండా పూర్తి చేశానని వివరించాడు. గతేడాది నవంబర్‌లో దక్షిణాఫ్రికాతో కోల్‌కతాలో జరిగిన టెస్టు రెండో రోజు మెడ గాయంతో ఇబ్బందిపడిన గిల్‌ను ఆసుపత్రికి తరలించారు. పరీక్షల అనంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉంచి మరుసటి రోజు డిశ్చార్జి చేశారు. హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వస్తే ఏడు, ఎనిమిదో స్థానాల సమస్య కూడా పరిష్కారమవుతుందని గిల్ అభిప్రాయపడ్డాడు.

ఖేలో ఇండియా క్రీడలకు పక్కాగా ఏర్పాట్లు

- డిసెంబర్ 18 నుంచి 21 వరకు జేఎన్ఎస్ స్టేడియంలో జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలు,
- 1,500 మంది క్రీడాకారులు, సాంకేతిక బృందాల రాక,
- ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో సమీక్ష,



హన్మకొండ నవంబర్ 03 నంది పత్రిక: దేశవ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొనే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు హనుమకొండలో విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 18 నుంచి 21వ తేదీ వరకు హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్2026 అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో.... మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.ఈ పోటీలకు క్రీడాకారులు, అధికారులు, సాంకేతిక బృందాలు, కోచ్‌లు కలిపి సుమారు 1,500 మంది హాజరయ్యే అవకాశం ఉందని..జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కొత్త ప్రశాంత్ తెలిపారు. ఈ నేపథ్యంలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం, రవాణా, వైద్య సేవలు, భద్రత, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేయాలన్నారు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో... రెండు అంబులెన్సులు, వైద్య బృందాన్ని అందుబాటులో ఉండాలన్నారు.పోలీస్ శాఖ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టా లని...జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో స్టేడియం పరిసరాల్లో పరిశుభ్రత, పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు స్టేడియంలోని డయాస్‌కు ఇరువైపుల సీసీ ప్లాట్‌ఫారాల నిర్మాణ పనులు చేపట్టాలని ప్రతిపాదించారు క్రీడాకారులకు భోజనం, వసతి, గుర్తింపు కార్డులు, క్రీడా పరికరాలు తదితర ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, జీడబ్ల్యూఎంసీ అధికారులు, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, ఏసీపీలు పి. నర్సింహారావు, టి. సత్యనారాయణ, ఆర్‌అండ్‌బీ ఈఈ దేవక చవాన్, జిల్లా యువజన క్రీడల అధికారి కొత్త ప్రశాంత్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భూభారతి పెండింగ్ దరఖాస్తులు.. రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

- ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను కేటాయించాలి,
- జీవో 59, 76 పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి,
- హైకోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి,
- భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్,



ములుగు నవంబర్ 03 నంది పత్రిక భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంతోపాటు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల రెవెన్యూ అదనపు కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విజిలెన్స్ కేసులు, భూదాన్ నివేదిక, రీసర్వే, హైకోర్టు కేసులు, భూభారతి పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులు, భూసేకరణ, భూముల క్రమబద్ధీకరణ అంశాలపై ఆయన సమీక్షించారు. ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లోకేష్ కుమార్ మాట్లాడుతూ, భూభారతి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. పాత, కొత్త దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు.రీసర్వేను నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పూర్తి చేసేందుకు ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను కేటాయించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రీసర్వే ప్రక్రియ వేగంగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జీవో నంబర్లు 59, 76 కింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. యూఎల్‌సీ భూములు, జీవో నంబర్ 118కు సంబంధించిన పెండింగ్ అంశాలపైనా సమీక్షించారు. హైకోర్టు పరిధిలో ఉన్న భూ సంబంధిత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విజిలెన్స్ కేసులు, భూదాన్ నివేదిక, భూసేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాల పురోగతిని సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఏవో రాజ్‌కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, తహసీల్దార్ విజయభాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏఈఈ పరీక్షలకు(సివిల్)పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,
- హనుమకొండ జిల్లాలో 2,660 మంది అభ్యర్థులు.. మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు,



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహించనున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ-సివిల్) రాత పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. రవాణా, రోడ్లు, భవనాల శాఖలో ఏఈఈ (సివిల్) పోస్టుల భర్తీకి కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష (జడీ=) నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలకు హనుమకొండ జిల్లాలో రెండు రోజుల్లో మొత్తం 2,660 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. నవంబర్ 6న 1,330 మంది, నవంబర్ 7న మరో 1,330 మంది పరీక్ష రాయనున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు.

మూడు పరీక్ష కేంద్రాల ఏర్పాటు జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. వడ్డేపల్లిలోని ఐఓఎన్ డిజిటల్ జోన్ ఐడీజెడ్ వరంగల్, గోపాల్‌పూర్ కల్లు మండువ సర్కిల్ సమీపంలోని ఎన్ఎస్ గ్లోబల్ టెక్నాలజీస్, హసన్‌పర్తిలోని హైవే పక్కన ఉన్న నోబెల్ టెక్నాలజీ అండ్ సొల్యూషన్స్ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్, తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులను నియమించారు.

వైద్య, విద్యుత్, రవాణా ఏర్పాట్లు

పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రథమ చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష జరిగే రెండు రోజులూ మూడు కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని టీజీఎన్పీడీసీఎల్ అధికారులకు సూచించారు.అభ్యర్థుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అదనపు బస్సులు నడపాలని, బస్సుల ఫ్రీక్వెన్సీ పెంచాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచి పరీక్షలు పూర్తయ్యే వరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో మూడు కిలోమీటర్ల పరిధిలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయించాలని తెలిపారు. అభ్యర్థులకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, మహిళా అభ్యర్థుల తనిఖీలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, హ్యాండ్‌హెల్డ్ మెటల్ డిటెక్టర్లను వినియోగించాలని ఆదేశించారు. సెల్‌ఫోన్లు, బ్లూటూత్‌తో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాళ్లలోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహా పరీక్ష విధుల్లో పాల్గొనే ఇతర అధికారులు, సిబ్బంది కూడా తమ సెల్‌ఫోన్లను ప్రవేశ ద్వారం వద్దే అప్పగించాలని సూచించారు.పరీక్ష ప్రారంభానికి ముందుగా ఉదయం 8 గంటలకు పరీక్ష గదులు, విధుల్లో ఉన్న సిబ్బందిని పోలీసులు తనిఖీ చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి అభ్యర్థుల రాకపోకలకు ఆటంకాలు లేకుండా చూడాలని ఆదేశించారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి స్పష్టం చేశారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ శాఖ అధికారి శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్టీసీ డిఎం ధరంసింగ్, పోలీస్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, ఇతర శాఖల అధికారులతో పాటు పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ కట్టడాల పరిరక్షణలో వాలంటీర్లు ముఖ్య భూమిక పోషించాలి

- రామప్ప విశిష్టతపై విస్తృత అవగాహన కల్పించాలి,
- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు,



ములుగు నవంబర్ 03 నంది పత్రిక వారసత్వ సంపద విశిష్టతను ప్రపంచానికి చాటడంలో, చారిత్రక కట్టడాల పరిరక్షణపై అవగాహన కల్పించడంలో వాలంటీర్లు ముఖ్య భూమిక పోషించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు అన్నారు.

మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్2026 ముగింపు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యాటక శాఖ నోడల్ అధికారి ధర్మనాయక్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు ప్రొఫెసర్ ఎం. పాండురంగారావు, శ్రీధర్ రావులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చరిత్ర, పురావస్తు, వారసత్వ కట్టడాల సంరక్షణపై ఆసక్తితో శిక్షణకు హాజరైన వాలంటీర్లను అభినందించారు. రామప్ప దేవాలయ విశిష్టతను, శిక్షణలో తెలుసుకున్న అంశాలను మరింత మందికి తెలియజేయాలని సూచించారు. వారసత్వ కట్టడాల పరిరక్షణలో యువత చురుకైన పాత్ర పోషించాలని అన్నారు.పర్యాటక శాఖ నోడల్ అధికారి ధర్మనాయక్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ శిబిరాలు యువతకు కెరీర్‌పరంగా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వివిధ ప్రాంతాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవనశైలిని తెలుసుకునేందుకు ఇవి అవకాశం కల్పిస్తాయన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఇతరులకు తెలియజేస్తూ కాకతీయుల కీర్తిని ప్రపంచానికి చాటేలా వాలంటీర్లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ చల్లగొండ రాజు,పర్యాటక శాఖ గైడ్లు గోరంటల విజయ్ కుమార్, వెంకటేష్, రాష్ట్ర పురావస్తు శాఖ ఫోర్‌మన్ బాబు, టూరిస్ట్ పోలీసులు అరుణ్, భద్రు, సంబంధిత శాఖల సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ నగర అభివృద్ధి ప్రాజెక్టుల డీపీఆర్ లపై సమీక్ష

- డిపిఆర్ లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలియజేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసి ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి,



హన్మకొండ నవంబర్ 03 నంది పత్రిక అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు సంబంధించి వరంగల్ నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ -వీశీఎఖాూ) జాయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా ఇతర అధికారులు మంగళవారం న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ నగరానికి సంబంధించి స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు, ఖిలా వరంగల్‌లో మోటు అభివృద్ధి, వరంగల్ బస్ స్టేషన్, హనుమకొండ చౌరస్తా అభివృద్ధి, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల డీపీఆర్‌లపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి ప్రాజెక్టులకు సంబంధించి సమగ్ర వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలో భవిష్యత్తులో వరదలను నివారించేందుకు స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం ఎంతో అవసరమని, ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే తయారు చేశామని, ప్రాజెక్టుకు ఆమోదం తెలపాలని వివరించారు. అదేవిధంగా ఖిలా వరంగల్‌లో మోటు అభివృద్ధికి, హనుమకొండ చౌరస్తా, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కు సంబంధించిన ప్రాజెక్టుల డీపీఆర్‌ల ను కూడా తయారు చేసి సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు. వరంగల్ నగరానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనుల ప్రాజెక్ట్ ల డీపీఆర్‌ల పట్ల కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా కలియా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉప కేంద్రం లో నమోదు ప్రక్రియను పరిశీలన



హన్మకొండ నవంబర్ 03 నంది పత్రిక గట్లకానపర్తి గ్రామంలో గర్భిణుల ముందస్తు నమోదు ప్రక్రియను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యహనుమకొండ జిల్లా పరిధిలో గర్భిణుల ముందస్తు నమోదు (ూచీజ =వస్త్రఅర్‌తీఖ్‌అశీఅ) శాతం గట్లకానపర్తి ఉప కేంద్రం లో గత 3 నెలలు గా తక్కువగా ఉన్న నేపథ్యంలో జిల్లా నుండి 4 సూపర్ వైసర్ బృందాలను ఏర్పాటు చేసి మానిటరింగ్ చేయుట కొరకు డాక్టర్ రజిత ప్రోగ్రాం ఆఫీసర్ ను వేయడం జరిగిందని అందులో భాగంగానే ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య శ్యాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గట్లకానపర్తి గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గర్భిణుల నమోదు స్థితిగతులను పరిశీలించి, ఇప్పటివరకు ఎంతమంది గర్భిణులు నమోదు అయ్యారు, ఇంకా ఎంతమంది నమోదు కావాల్సి ఉందనే వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల గుర్తింపు, ముందస్తు నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను సమీక్షించారు. ప్రతి గర్భిణిని మొదటి మూడు నెలల్లోనే గుర్తించి, తప్పనిసరిగా ూచీజ నమోదు చేయాలని, గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన మందులు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందించాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ఇంటింటి సర్వే నిర్వహించి, ఒక్క గర్భిణి కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని, ూచీజ నమోదు లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని డీఎంహెచ్ఓ సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజిత, పి హెచ్ యన్, శోభ, హెల్త్ సూపర్ వైసర్ , రమాదేవి, పద్మజ, ఎజూష్ణవశీ సంపత్, భద్రయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

రైస్ ట్రేడర్స్ దుకాణాలలో జిల్లా అదనపు కలెక్టర్ రవి ఆకస్మిక తనిఖీలు

- హనుమకొండ నయీమ్ నగర్ లోని మూడు రైస్ ట్రేడర్స్ దుకాణాలలో విస్తృత తనిఖీలు,
- తక్కువ తూకం కలిగిన రైస్ బ్యాగులను విక్రయిస్తున్న రైస్ ట్రేడర్స్ యజమానిపై కేసు నమోదు,

హన్మకొండ నవంబర్ 03 నంది పత్రిక: హనుమకొండ నయీమ్ నగర్ లోని గణపతి రైస్ ట్రేడర్స్, చిదర సంపత్ కుమార్ ఫుడ్ గ్రేన్ డీలర్, శ్రీ శ్యామ్ ట్రేడర్స్ దుకాణాలలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పౌర సరఫరాల శాఖ అధికారులు, తూనికలు కొలతలు శాఖల అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా రైస్ బ్యాగుల తూకాలు సరిగ్గా ఉన్నాయా లేదా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైస్ విక్రయాలు జరుగుతున్నాయా అని అడిగి తెలుసుకుని వాటి రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు విక్రయాలు జరుగుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కాగా గణపతి రైస్ ట్రేడర్స్ లో తనిఖీల సందర్భంగా అక్కడి బియ్యం బస్తాలను తూకం వేశారు. ఇందులో ఇరవై ఐదు కిలోల సంచులలో ఒక్కోదానిలో ఒకటి నుండి ఒకటిన్నర కిలోల వరకు తక్కువగా బియ్యం ఉన్నట్లు అదనపు కలెక్టర్, అధికారులు గుర్తించారు. వినియోగదారులను మోసం చేస్తూ తక్కువ బరువు కలిగి ఉన్న బియ్యం సంచులను విక్రయిస్తున్నందుకు గణపతి రైస్ ట్రేడర్స్ యజమానిపై ప్రభుత్వ నిబంధనల మేరకు కేసు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ రవి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ రైస్ విక్రయ దుకాణాలలో ప్రభుత్వ నిర్దేశిత ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా నిర్ణీత తూకం కంటే తక్కువ తూకం ఉన్న రైస్ బ్యాగులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మహేందర్, డిప్యూటీ తహసీల్దార్ నాగేంద్రప్రసాద్, ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు భద్రు నాయక్, భాస్కర్ రెడ్డి, తూనికలు కొలతల శాఖ అధికారులు విశ్వేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



రష్మిక హిందీ యాసపై విమర్శలు.. అండగా నిలిచిన బాలీవుడ్ నటి

బాలీవుడ్‌లో పనిచేసే దక్షిణాది నటీనటులు వారి హిందీ యాస (యాక్సెంట్) కారణంగా తరచుగా విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కోవడంపై యువ నటి కషికా కపూర్ స్పందించారు. నటులను వారి నటన ఆధారంగా చూడాలని, భాష లేదా యాస ఎప్పటికీ అడ్డంకి కాకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "హిందీ చిత్రాల్లో పనిచేసే దక్షిణాది నటుల యాసపై విమర్శలు వస్తుంటాయి, దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?" అని అడగగా, కషికా బదులిస్తూ.. "ఇలా జరగడం చూస్తూనే ఉన్నాం. కానీ ఒక నటుడిని/నటిని అంతిమంగా నటన ఆధారంగానే



గుర్తించాలి. భాష అనేది ఎప్పటికీ అవరోధం కాకూడదు. ఇది తెలుగు చిత్ర పరిశ్రమ, ఇది హిందీ చిత్ర పరిశ్రమ అని మనం విడదీయకూడదు" అని స్పష్టం చేశారు.

గతంలో 'కాఫీ విత్ కరణ్' షోలో నటి రష్మిక మందన్న కూడా తన కెరీర్‌లో యాస విషయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని వెల్లడించిన సంగతి తెలిసిందే. దక్షిణాదికి చెందిన దానిని కావడం వల్ల తన హిందీ యాస సహజంగానే అలా వస్తుందని, అయినా ఆ విమర్శలకు భయపడి తాను వేర్వేరు భాషల్లో పనిచేయడం ఆపనని ఆమె తెలిపారు.

ఈ నేపథ్యంలో రష్మిక ఉదాహరణను ప్రస్తావిస్తూ కషికా మాట్లాడారు. "ఉదాహరణకు రష్మిక మందన్నను తీసుకోండి. ఆమె ఒక అద్భుతమైన నటి, పెర్ఫార్మర్. ఆమెను యాస లేదా భాష ఆధారంగా జడ్జ్ చేయడం సరైంది కాదు. అది ఆమె గుర్తింపులో ఒక భాగం. ఆమె మూలాలు అక్కడివి. 'యానిమల్' లాంటి భారీ చిత్రాల్లో నటించి గొప్ప పనితీరు కనబరిచారు. నటులను వారి యాసను బట్టి కాకుండా, వారి ప్రతిభను చూసి అభినందించాలి" అని కషికా కపూర్ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు.

'అక్క' (నెట్ ఫ్లిక్స్) సిరీస్ రివ్యూ!

కీర్తి సురేశ్ ఎప్పటికప్పుడు విభిన్నమైన .. విలక్షణమైన పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళుతోంది. నటన ప్రధానమైన పాత్రలను చేయడానికి ఆసక్తిని కనబరచడం ఆమె కెరియర్ తొలినాళ్ల నుంచి కనిపిస్తుంది. ఇక రాధికా ఆప్టే కూడా వైవిధ్యభరితమైన పాత్రలను చేయడానికి ఎంతమాత్రం వెనుకాడదు. అలాంటి ఈ ఇద్దరూ కలిసి నటించిన సిరీస్ గా 'అక్క' కనిపిస్తుంది. అక్టోబర్ 30వ తేదీ నుంచి 5 ఎపిసోడ్స్ గా ఈ సిరీస్ 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగులోను అందుబాటులో ఉంది. శతాబ్దాల క్రితం 'పెర్నూర్' రాజు తన సైన్యంతో కలిసి యుద్ధానికి వెళతాడు. కానీ వాళ్లెవరూ తిరిగిరారు. దాంతో శత్రువులు ఆ రాజ్యాన్ని ఆక్రమించడానికి ప్రయత్నాలు మొదలుపెడతారు. రాజ్య రక్షణ కోసం ఆ రాజు చెల్లెళ్లయిన ముత్తక్క .. దుగ్గమ్మ .. సుబ్బమ్మ రంగంలోకి దిగుతారు. మహిళలందరికీ యుద్ధ విద్యలతో పాటు, వ్యవసాయం .. వ్యాపారానికి సంబంధించిన మెళకువలు నేర్పిస్తారు. రాజ్యంలో మాతృస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. 'పెర్నూరు' ప్రాంతానికి చెందిన ప్రజలంతా 'రక్తార్తిదేవి' అమ్మవారిని కులదేవతగా కొలుస్తుంటారు. ఈ రాజ్యం లోని నిబంధనల ప్రకారం, సింహాసనాన్ని అధిష్ఠించే అవకాశం ఉన్న స్త్రీలు వివాహం చేసుకోరు. ఆ వంశానికి చెందిన ఆడపిల్లలకు మాత్రమే సింహాసనం దక్కుతుంది. వారసుల కోసమే పిల్లలను కంటారు. సింహాసనం అధిష్ఠించిన స్త్రీని అంతా 'అక్క' అని పిలుస్తారు. తన రాజ్యం కోసం .. తన ప్రజల కోసం ఆమె ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉంటుంది. ముత్తక్క - దుగ్గమ్మ - సుబ్బమ్మ ఈ ముగ్గురూ కూడా తమ రాజ్యాన్ని మలేమార్ .. హెర్కడా .. పెర్వలాడి అనే భాగాలుగా విభజిస్తారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వం ఈ ప్రాంతాలను విలీనం చేసుకుంటుంది. అయినా ఆ ప్రాంతంపై 'అక్క'ల ఆధిపత్యం కొనసాగుతూనే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే 'ముంబై'లో మాఫియా డాన్ గా ఉన్న శంకరన్న కన్ను పడుతుంది. గతంలో పెర్నూర్ నుంచి పారిపోయి వచ్చిన వ్యక్తి అతను. 'పెర్నూర్'లో అక్కల ఆధిపత్యానికి తాను కళ్లెం వేస్తానని చెప్పి అక్కడికి చేరుకుంటుంది 'రుద్ర'(రాధికా ఆప్టే). రుద్ర తాను అనుకున్నది సాధించడం కోసం, 'అక్క'లకి వ్యతిరేకంగా ఉన్న వర్గాన్ని తన వైపుకు తిప్పుకోవడం మొదలుపెడుతుంది. అలాగే అక్కడి ప్రజలను ఆకర్షించడం .. అక్కల వ్యాపారాలను దెబ్బతీయడం మొదలుపెడుతుంది.ఈ నేపథ్యంలోనే 'కావేరి' అనే పాపను వారసురాలిగా ప్రకటించిన కొన్ని రోజులకే రుద్ర హత్య చేయిస్తుంది. అలాగే ఓ పథకం ప్రకారం ముత్తక్కను చంపిస్తుంది. అప్పుడు భవాని (కీర్తియు సురేశ్) అక్కగా సింహాసనాన్ని అధిష్ఠిస్తుంది. అసలు 'రుద్ర' ఎవరు? ఎందుకు ఆమె అక్కల పట్ల ప్రతీకారంతో రగిలిపోతుంది? భవానిని ఎదుర్కోవడానికి ఆమె ఏం చేస్తుంది? ఆమె పన్నాగాలను తిప్పికొట్టడం కోసం



భవాని ఏం చేస్తుంది? అసలు ముంబైలో ఉన్న శంకర్ భాయ్ కీ .. భవానికి ఉన్న సంబంధం ఏమిటి? తనవారిని కాపాడుకోవడం కోసం భవాని ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అనేది మిగతా కథ. 1947 - 1985 మధ్య కాలంలో జరిగే కథ ఇది. 'అక్క' అంటే కేవలం ఒక వరస మాత్రమే కాదు .. తనని తాను త్యాగం చేసుకునే పెద్ద దిక్కు'. అనే ఒక డైలాగ్ ఈ సిరీస్ లో ప్రధానమైన పాత్రను పోషించిన కీర్తి సురేశ్ చెబుతుంది. అదే ఈ సిరీస్ కాన్సెప్ట్ కూడా. 'అక్క' అంటే ఒక నాయకురాలు. తనవారిని కాపాడుకునే సంరక్షకురాలు .. అదే విషయాన్ని చాటుతూ వెళ్లే కథనే ఇది. ఒక రాజ్యం .. అక్కడి పాలకులు .. ప్రజలు .. ఆచార సంప్రదాయాలు .. జీవన విధానం .. ఈ కథలో చోటుచేసుకుంటాయి. 'అక్క' స్థానంలో సింహాసనాన్ని అధిష్ఠించినవారికి అపజయమనేది ఉండదు. వాళ్లతో తలపడిన శత్రువులెవరూ పారిపోకుండా నిలవలేకపోయారనే అంశం చుట్టూ ఈ కథ ఆసక్తికరంగా కొనసాగుతూ ఉంటుంది. వాళ్ల మాదిరిగా ఆలోచించే స్త్రీ శత్రువుగా మారితే ఎలా ఉంటుందో చూపిస్తానంటూ 'రుద్ర' రంగంలోకి దిగడంతో కథ పుంజుకుంటుంది. 'అక్క'ను దెబ్బ తీయడానికి 'రుద్ర' చేసే సన్నాహాలు, ఆమెను ఎదుర్కోవడానికి 'అక్క' వేసే పథకాలు ఆడియన్స్ లో ఉత్కంఠను రేకెత్తిస్తూ వెళతాయి. గతాన్ని మనసులో పెట్టుకుని 'రుద్ర' చేసే దుర్మార్గాలు .. తన రాజ్యంలోని వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రుద్రను కట్టడి చేయడానికి 'భవాని' తీసుకునే నిర్ణయాలు ఆడియన్స్ ను అలా కూర్చోబెడతాయి. ఈ ఇద్దరి మధ్య సన్నివేశాలు ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ దిశగా పరిగెత్తిన తీరు మెప్పిస్తుంది. కథ .. స్క్రీన్ ప్లే .. ఆయా పాత్రలకు నటీనటులను ఎంపిక చేసిన తీరు బాగుంది. ఇక 1947 .. 1985 మధ్య కాలం నాటి వాతావరణాన్ని క్రియేట్ చేసిన విధానం ఆకట్టుకుంటుంది.

'రామాయణ' సినిమాకు భారీ ఊరట


పైరసీపై బాంబే హైకోర్టు ఉక్కుపాదం



భారత సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' చిత్రానికి బాంబే హైకోర్టులో భారీ ఊరట లభించింది. సినిమా విడుదలకు ముందే పైరసీ భూతం నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, సినిమాను అనధికారికంగా రికార్డ్ చేయడం, స్ట్రీమింగ్ చేయడం, లేదా ఏ ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో హోస్ట్ చేయడాన్ని నిషేధిస్తూ సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ చిత్రం ఈ నెల 5న విడుదల కానుంది. గాడ్ పవర్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. కాపీరైట్ హక్కుల ఉల్లంఘన జరగవచ్చనే బలమైన ఆందోళనతో వారు 'ఆనంద్ అండ్ నాయక్' న్యాయ సంస్థ ద్వారా కోర్టును ఆశ్రయించారు. సినిమా స్క్రిప్ట్, పాత్రలు, ఫుటేజ్, పాటలు, రికార్డింగ్‌లతో సహా అన్ని అంశాలపై తమకు పూర్తి హక్కులు ఉన్నాయని, వాటిని కాపాడాలని పిటిషన్‌లో కోరారు. కేవలం ఆహ్వానితుల కోసం ప్రదర్శించిన రెండు ట్రైలర్లను కొందరు రహస్యంగా రికార్డ్ చేసి డిజిటల్ నెట్ వర్క్‌లలో వ్యాప్తి చేశారని నిర్మాతలు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సినిమా మొదటి భాగాన్ని సుమారు రూ. 2,000 కోట్లతో, రెండు భాగాలను కలిపి మొత్తం రూ. 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తు న్నట్లు కోర్టుకు తెలిపారు. దీనిపై జస్టిస్ మాధవ్ జమ్దార్ నేతృత్వంలోని ధర్మాసనం స్పంది స్తూ.. "నిర్మా తలకు నిజమైన, బలమైన ఆందో ళన లు ఉన్నా యని ప్రాథమికంగా అర్థమవుతోంది" అని వ్యాఖ్యా నించింది. ఈ మేరకు గుర్తు తెలియని వ్యక్తులు, సంస్థలు సినిమాను పైరసీ చేయకుండా 'డైనమిక్ ఇంజంక్షన్' ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యంతరకర లింకులు లేదా మిర్రర్ సైట్లను తమ దృష్టికి తెచ్చిన వెంటనే వాటిని బ్లాక్ చేయాలని లేదా తొలగించాలని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు (ఐఎస్పీ), సోషల్ మీడియా సంస్థలను ఆదేశిం చింది.

టైగర్ ష్రాఫ్ ఘటన ఎఫెక్ట్.. భద్రతా వలయంలోకి బాలీవుడ్.. బిక్కుబిక్కుమంటున్న స్టార్లు!

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ పై జరిగిన కాల్పుల ఘటన యావత్ సినీ పరిశ్రమను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ సంఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన సినీ ప్రముఖులు తమ భద్రతపై దృష్టి సారించారు. ఇప్పటికే పలువురు స్టార్లకు బెదిరింపులు వచ్చినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, తాజాగా నటుడు తుషార్ కపూర్‌కు కూడా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. అయితే, ఈ బెదిరింపులు నిజమా? లేక ఆకతాయిల పనా? అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో బాలీవుడ్‌లో భయానక వాతావరణం నెలకొంది. భద్రతకు పెరిగిన డిమాండ్ ఈ ఘటన తర్వాత సెలబ్రిటీల నుంచి భద్రత కవరేజీ కోసం డిమాండ్ పెరిగిందని నటుడు, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకుడు రోనిత్ రాయ్ 'ఎన్డీటీవీ'తో మాట్లాడుతూ ధ్రువీకరించారు. "ఇది నిజమే.. సెలబ్రిటీల నుంచి భద్రతను పెంచాలనే డిమాండ్ వస్తోంది. ఇదంతా ముందు జాగ్రత్త చర్యల్లో భాగమే. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నారు" అని ఆయన వివరించారు. పలువురు ప్రముఖులకు భద్రత కల్పిస్తున్న సిబ్బంది కూడా కాల్పుల ఘటన తర్వాత తమ క్లయింట్ల భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.భయంతోనే ఉన్నాం: సినీ కార్మిక సంఘం ఈ ఘటన పరిశ్రమలోని నటీనటులు, దర్శకులు, నిర్మాతల్లో భయాన్ని నింపిందని 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్' (ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) అధ్యక్షుడు బీఎన్ తివారీ అన్నారు. ఎన్డీటీవీతో ఆయన మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ భయపడుతున్నారు. ఎవరూ ఊహించని విధంగా ఈ ఘటన జరిగింది. పట్టపగలు, జనం మధ్యలో, పోలీస్ స్టేషన్ ముందే కాల్పులు జరగడం సహజంగానే భయాన్ని సృష్టించింది. కళాకారులు అందరూ అప్రమత్తంగా ఉన్నారు. ప్రాణం అందరికీ విలువైందే కాబట్టి ఈ భయం అందరిపైనా ప్రభావం చూపుతోంది" అని అన్నారు."దీన్ని భయం అనడం కంటే, ముందు జాగ్రత్త చర్య అనడం సరైంది. అనవసరంగా బయట ప్రదేశాలకు వెళ్లడం, కారణం లేకుండా ఇతరులను కలవడం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండటం మంచిది" అని తివారీ సూచించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com